
టాప్ న్యూస్



హిందువులు కుటుంబ నియంత్రణ పాటించవద్దు

- వీలైనంత ఎక్కువ మంది పిల్లలను కనాలి
- ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

02



హిట్3 వసూళ్ల సునామీ

- రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన నాని మూవీ
- బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు

08



త్రిష పెళ్లిపై వదంతులు

- ప్రస్తుత ప్రచారంపై ఇంకా స్పందించని త్రిష, శింబు

08

Follow: @ANNTELUGU

06-05-2025

# మహా పత్రిక

మంగళవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 154 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### అమృత్ సరోవర్‌కు సహకరించాలి

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి కామెంట్స్

**ఆదిలాబాద్, మహా :** కేంద్ర ప్రభుత్వం పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని, రోడ్లు బాగుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. దేశ అభివృద్ధిని, భవిష్యత్తును వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు నిర్దేశిస్తాయన్నారు.

మిగతా 2లో





ప్రపంచ సుందరి పోటీలకు తొలిసారి తెలంగాణ.. ఆతిధ్యమిస్తోంది. హైదరాబాద్ ప్రపంచ అందగత్తెలతో సరికొత్తగా మెరిసిపోతోంది. ఇపుడు ప్రపంచంలోని అందగత్తెలు తెలంగాణకు క్యూ కడుతున్నారు. ఏకంగా 120 దేశాల నుండి అందాల భామలు.. మిస్ వరల్డ్ పోటీల కోసం ఛలో తెలంగాణ.. ఛలో హైదరాబాద్ అంటున్నారు. హైదరాబాద్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఈ నెల 10 నుంచి 31వ తేదీ వరకు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ ప్రతిష్ఠాత్మ మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ ప్రభుత్వం నిర్వహించబోతోంది. ఈ పోటీలతో అంతర్జాతీయంగా తెలంగాణకు బ్రాండ్ ఇమేజ్ పెంచేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. ఈ పోటీల్లో 120 దేశాల ప్రతినిధులు పాల్గొననున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను తెలంగాణ పర్యాటక శాఖ చకచకా చేస్తోంది. మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాలకు చెందిన పోటీదారులు హైదరాబాద్ చేరుకుంటున్నారు.

- మహా, హైదరాబాద్

# ప్రపంచం కళ్లన్నీ తెలంగాణవైపే..

## అందాల ఆతిథ్యం.. అంతర్జాతీయంగా తెలంగాణ బ్రాండ్

ప్రపంచ వ్యాప్తంగా మార్మోగుతున్న హైదరాబాద్

తెలంగాణకు క్యూ కట్టిన అందగత్తెలు.. ప్రపంచం చూపు.. తెలంగాణ వైపు

మే 10 నుంచి 31 వరకూ వేడుకగా పోటీలు.. 7 నుండి సన్నాహక కార్యక్రమాలు షురూ

తెలంగాణ సంస్కృతి, చరిత్ర, పర్యాటక, ఆధ్యాత్మిక, మెడికల్, సేఫ్టీ టూరిజాన్ని తెలియజేసేలా ప్రణాళికలు

02

## తెలంగాణ రుచి చూపించాలి

### మిస్ వరల్డ్ పోటీలకు స్పెషల్ సెక్యూరిటీ

03



- 116 దేశాల నుంచి అందమైన యువతులు
- ఎలాంటి లోటుపాట్లు లేకుండా వారికి ఆతిథ్యం
- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు
- మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో సమీక్ష





## మంత్రుల పనితీరు భేష్!

- కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్కపై బండి సంజయ్ ప్రశంసలు
- వెంకట్ రెడ్డి భోళా మనిషి అంటూ కితాబు
- ఇద్దరు మంచి మంత్రులు ప్రభుత్వంలో ఉన్నారంటూ కామెంట్

వివరాలు 2లో

## నన్ను కోసుకుని తిన్నా పైసల్లేవు

నెలకు 18,500 కోట్ల కంటే ఎక్కువ ఆదాయం లేదు

ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే సమరం అంటూ ప్రకటనలా?

గడ్డు పరిస్థితుల్లో ఉన్నాం.. ఎవరిపై యుద్ధం? ప్రజల పైనా?

ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాల నాయకులపై లేదా?

ఎక్కడ అప్పు పుట్టట్లేదు.. ఢిల్లీలో అపాయింట్‌మెంట్ కోరితే ఇవ్వట్లేదు

కొత్త అప్పులు పాత అప్పుల మిత్తీలకే పోతున్నయ్

దివాళ తీయించి కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పండుకున్నడు

మూడు నెలలకొకసారి బయటకొచ్చి ప్రభుత్వంపై విమర్శలు చేస్తుండు

రియల్ హీరోస్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

03





## ప్రజా సేవ చేసేందుకు గొప్ప చాన్స్

### కొత్తతరం రాజకీయ నాయకులకు స్థిరత్వం

టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. మన్మోహన్ సింగ్ ఫెలోషిప్ ఆవిష్కరణ

03

## తరుగు పేరిట కోతలు

- పది రోజుల నుంచి ధాన్యం కొనుగోలు జరగట్లేదు
- పత్తి కొనుగోలులో రూ. 3 వేల కోట్ల స్కామ్
- సీఎంకు అందాల పోటీలపై శ్రద్ధ రైతుల మీద ఉన్నదా?
- మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు

02

## మాక్ డ్రిల్స్ నిర్వహించండి

పహల్గాం దాడి నేపథ్యంలో కేంద్రం అప్రమత్తం

భద్రతా సంసిద్ధతను సమీక్షించాలని రాష్ట్రాలకు సూచన

వివరాలు 3లో

## ఉత్తర తెలంగాణలో భూప్రకంపనలు

### కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో కంపించిన భూమి

- రిక్టర్ స్కేలుపై 3.8 తీవ్రతగా నమోదు
- ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీసిన జనం



03






# ప్రపంచం కళ్లన్నీ తెలంగాణవైపే..

## అందాల ఆతిథ్యం.. అంతర్జాతీయంగా తెలంగాణ బ్రాండ్

ప్రపంచ వ్యాప్తంగా మార్మోగుతున్న హైదరాబాద్

తెలంగాణకు క్యూ కట్టిన అందగత్తెలు.. ప్రపంచం చూపు.. తెలంగాణ వైపు

మే 10 నుంచి 31 వరకూ వేడుకగా పోటీలు.. 7 నుండి సన్నాహక కార్యక్రమాలు షురూ

తెలంగాణ సంస్కృతి, చరిత్ర, పర్యాటక, ఆధ్యాత్మిక, మెడికల్, సేఫ్టీ టూరిజాన్ని తెలియజేసేలా ప్రణాళికలు

**హైదరాబాద్, మహా:** ప్రపంచ సుందరి పోటీలకు తొలిసారి తెలంగాణ.. ఆతిథ్యమిస్తోంది. హైదరాబాద్ ప్రపంచ అందగత్తెలతో సరికొత్తగా మెరిసిపోతోంది. ఇపుడు ప్రపంచంలోని అందగత్తెలు తెలంగాణకు క్యూ కడుతున్నారు. ఏకంగా 120 దేశాల నుండి అందాల భామలు.. మిస్ వరల్డ్ పోటీల కోసం ఛలో తెలంగాణ.. ఛలో హైదరాబాద్ అంటున్నారు. హైదరాబాద్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఈ నెల 10 నుంచి 31వ తేదీ వరకు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ ప్రతిష్ఠాత్మ మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ ప్రభుత్వం నిర్వహించబోతోంది. ఈ పోటీలతో అంతర్జాతీయంగా తెలంగాణకు బ్రాండ్ ఇమేజ్ పెంచేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. ఈ పోటీల్లో 120 దేశాల ప్రతినిధులు పాల్గొననున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను తెలంగాణ పర్యాటక శాఖ చకచకా చేస్తోంది. మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాలకు చెందిన పోటీదారులు హైదరాబాద్ చేరుకుంటున్నారు. ఇప్పటికే పలు దేశాలకు చెందిన భామలు హైదరాబాద్‌లో వాలిపోయారు. పోర్చుగల్, ఘనా, ఐర్లాండ్ దేశాలకు చెందిన ప్రతినిధులు శంషాబాద్ రానున్నారు. వీరికి పూర్తి సంప్రదాయ లాంఛనాలతో స్వాగతం పలికేందుకు పర్యాటక శాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ పోటీలకు సంబంధించిన ఏర్పాట్లపై మిస్ వరల్డ్ చైర్ పర్సన్ జూలియా మోర్లీ సన్నాహక, ప్రభుత్వ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. ఈ పోటీల కోసం పోర్చుగల్‌కు చెందిన మారియా అమెలియా ఆంటోనియో, ఘనా నుంచి జుట్టా అమా పోకుహ్ అడ్డో, ఐర్లాండ్ కు చెందిన జాస్మిన్‌లు సోమవారం హైదరాబాద్ చేరుకున్నారు. మిస్ సౌత్ ఆఫ్రికా జోయలైజ్ జన్సెన్ వాన్ రెన్స్ బర్గ్ , మిస్ బ్రెజిల్ జెస్సికా స్కేంద్రియుజ్స్ పెడ్రోసో, మిస్ వరల్డ్ సీఈవో, చైర్ పర్సన్ జూలియా ఈవేలిన్ మోర్లి, మిస్ కెనడా మిస్ ఎమ్మా డయన్నా క్యాథరీన్ మొర్రిసన్‌లు ఇప్పటికే హైదరాబాద్‌కి చేరుకున్నారు.

## హైదరాబాద్ సిటీలో.. ధగధగల షెడ్యూల్

**హైదరాబాద్ హెరిటేజ్ వాక్.. (మే 12న..)**
హైదరాబాద్ సాంస్కృతిక వారసత్వం, గొప్పదనం ప్రపంచానికి తెలియజేసేలా నగరంలోని చారిత్రాత్మక ఆనవాలైన చార్మినార్, లాడ్ బజార్‌లలో ప్రత్యేకంగా 'హెరిటేజ్ వాక్' నిర్వహిస్తారు.

**చౌమహల్లా ప్యాలెస్ సందర్శన.. (మే 13న..)**
హైదరాబాద్ నగరానికే తలమానికమైన చౌమహల్లా ప్యాలెస్ సందర్శిస్తారు. అక్కడ లైవ్ మ్యూజిక్ కాన్సర్ట్‌ను తిలకిస్తారు.

**ఎక్స్పీరియా ఎకో పార్క్ సందర్శన.. (మే 16న..)**
గ్రూప్–2 మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు మే 16 సాయంత్రం.. హైదరాబాదు నగరానికే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న ఎక్స్‌పీరియన్ ఎకో పార్కును సందర్శిస్తారు.

**మెడికల్ టూరిజం పై పరిచయం (మే 16న)**
వివిధ దేశాల నుంచి రోగులను ఆకర్షించే ఉద్దేశంతో మెడికల్ టూరిజాన్ని సైతం పరిచయం చేయనున్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని ఏఐజీ హాస్పిటల్‌లో నిర్వహించే మెడికల్ టూరిజం ఈవెంట్‌కు గ్రూప్–1 మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు హాజరవుతారు. హైదరాబాద్‌లోని ఆధునిక ఆస్పత్రుల ప్రత్యేకతలను వారికి వివరిస్తారు.

**మిస్ వరల్డ్ ఆటల తుది పోటీలు.. (మే 17న..)**
మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించే మిస్ వరల్డ్ స్పోర్ట్స్ ఫైనల్ పోటీల్లో పాల్గొంటారు.

**రామోజీ ఫిలిం సిటీ సందర్శన.. (మే 17న..)**
ప్రపంచంలోనే అతిపెద్ద ఫిల్మ్ సిటీలో ఒకటిగా గుర్తింపు పొందిన ప్రఖ్యాత రామోజీ ఫిల్మ్ సిటీని మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శిస్తారు.

**సేఫ్టీ టూరిజం.. (మే 18న..)**
మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు తెలంగాణ పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి తెలంగాణ ప్రభుత్వం పౌరుల భద్రతకు తీసుకుంటున్న చర్యలను, ప్రభుత్వం సేఫ్టీ టూరిజం ఇనీషియేటివ్‌ను పరిశీలిస్తారు.

**సచివాలయ సందర్శన.. (మే 18న..)**
మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లకు అధికారులు తెలంగాణ రాష్ట్ర గ్రోత్ స్టోరీ, చరిత్రను తెలియజేస్తారు. ట్యాంక్ బండ్ పైన ప్రతి ఆదివారం ఏర్పాటు చేసే సండే ఫండే కార్నివాల్‌ను కూడా సందర్శిస్తారు.

**ఐపీఎల్ మ్యాచ్‌కు హాజరు.. (మే 20 లేదా 21..)**
ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరగనున్న ఐపీఎల్ మ్యాచ్‌కు గ్రూప్–1 కంటెస్టెంట్లు హాజరవుతారు.

**తెలంగాణ కళాకారులచే ఆర్ట్స్, క్రాఫ్ట్స్ వర్క్ షాప్.. (మే 21న..)**
గ్రూప్- 2 కంటెస్టెంట్లు శిల్పారామంలో తెలంగాణ కళాకారులచే నిర్వహించే ఆర్ట్స్, క్రాఫ్ట్స్ వర్క్ షాప్స్‌కు హాజరవుతారు. స్వయంగా వాటి తయారీలో భాగమై ప్రత్యక్షంగా తయారీ గురించి తెలుసుకుంటారు.

## ఘనంగా గ్రాండ్ ఫినాలే..

మే 22న నిర్వహించే మిస్ వరల్డ్ టాలెంట్ ఫినాలేలో.. 23న హెచ్ 2 హెచ్ ఛాలెంజ్ ఫినాలేలో కంటెస్టెంట్లు పాల్గొంటారు. 24న మిస్ వరల్డ్ టాప్ మోడల్, ఫ్యాషన్ ఫినాలే – జ్యువెలరీ/పెర్ల్ గది షో మిస్ వరల్డ్ టాప్ మోడల్, ఫ్యాషన్ ఫినాలే కార్యక్రమాల్లోనూ పాల్గొంటారు. 26న బ్యూటీ విత్ ఫ్యాషన్ కాంటెస్ట్ నిర్వహిస్తారు. చివరగా 31వ తేదీన మిస్ వరల్డ్ గ్రాండ్ ఫినాలే నిర్వహిస్తారు. ఇవే కాకుండా హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని నాగార్జునసాగర్, బౌద్ధవనం ప్రాజెక్టు, వరంగల్ వెయ్యి స్థంభాల గుడి, వరంగల్ పోర్ట్, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప ఆలయం, ప్రతిష్టాత్మక యాదగిరి గుట్ట దేవాలయం తదితర ప్రదేశాలను సందర్శిస్తారు.



# తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## అమృత్ సరోవర్‌కు సహకరించాలి.. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి కామెంట్స్

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మహారాష్ట్ర బార్డర్‌లో రూ.3,526 కోట్లతో నిర్మించిన 95 కిలోమీటర్ల మేర ఫోర్ లేన్ రోడ్డుతోపాటు పలు అభివృద్ధి పనులు, కొత్త వంతెనల నిర్మాణం, రహదారుల విస్తరణకు ఆయన ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో గడ్కరీ మాట్లాడుతూ.. అమృత్ సరోవర్ పేరుతో నీటి నిల్వలను పెంచుతున్నామని ఈ పథకానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలని గడ్కరీ కోరారు. రాష్ట్రంలో నీటి సరస్సులను గుర్తిస్తే అభివృద్ధి చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని, భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది అని పేర్కొన్నారు. ఈ జిల్లాకు ఎక్కువసార్లు రావడానికి తాను ఇష్టపడతానన్నారు. పలు జిల్లాల్లో జాతీయ రహదారులు నిర్మిస్తున్నామని, హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టినట్టు చెప్పారు.

**సాగులో సాంకేతికతను వినియోగించుకోవాలి..**

కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాలను ప్రోత్సహిస్తున్నామని, పెట్రోల్ వాహనాలకు బదులుగా ఈవీ, సీఎన్జీ వాహనాలు ఇంకా పెరగాలని గడ్కరీ అన్నారు. వ్యవసాయంలో కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. దేశంలో నీళ్ల కొరత లేదని, సద్వినియోగం చేసుకోవడంలోనే విఫలం అవుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్రాల మధ్య అనుసంధానం పెంచేందుకు కేంద్రం కీలక ప్రాజెక్టులు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క తదితరులు పాల్గొన్నారు.


# మంత్రుల పనితీరు భేష్!

## కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్కపై బండి సంజయ్ ప్రశంసలు

వెంకట్ రెడ్డి భోళా మనిషి అంటూ కితాబు

ఇద్దరు మంచి మంత్రులు ప్రభుత్వంలో ఉన్నారంటూ కామెంట్

**ఆదిలాబాద్, మహా:** తెలంగాణ మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్కను కేంద్ర బండి సంజయ్ ఓ రేంజ్‌లో పొగిడేశారు. కోమటిరెడ్డి మంచి మనిషి.. భోళా మనిషి అని కితాబులిచ్చారు. కలిసి పని చేయాలని కూడా అన్నారు. అభివృద్ధి పనులు ప్రారంభించడానికి సోమవారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ రాష్ట్రానికి వచ్చారు. ఆదిలాబాద్‌లో ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడ మాట్లాడిన బండి సంజయ్.. అనూహ్యంగా వారి ప్రస్తావన తెచ్చారు. వారిని పొగిడారు. 'గడ్కరీ వద్దకు ఏ ప్రతిపాదన తీసుకెళ్లినా కాదు, లేదు అనకుంటా పనులు చేసి పంపిస్తారు. బీజేపీకే కాదు ఏ మంత్రి, ఎంపీ వెళ్లినా పనులు చేస్తారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా ఇదే చెప్పారు. కోమటిరెడ్డి భోళా మనిషి. మనసులో ఉన్నది ఉన్నట్లు చెబుతారు. పనులు చేయించుకుని వస్తారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మా సీతక్క కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నారు. గత ప్రభుత్వం నరేంద్ర మోదీ గారిని తిట్టడం, బీజేపీని విమర్శించడమే వారి పని. రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తామని మోదీ పలుమార్లు మాట చెప్పారు. ఎన్నికల వరకే రాజకీయాలు. తర్వాత అన్ని రాష్ట్రాల అభివృద్ధే లక్ష్యమన్నారు. భారతమాతను విశ్వగురుగా తీర్చిదిద్ది 2047 నాటికి దేశాన్ని నెంబర్ వన్ చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారు. హైదరాబాద్ నుంచి మంచిర్యాల రోడ్డు వరకు రాజీవ్ రహదారి బాగోలేదు. క్వాలిటీ లేకుండా పనులు చేశారు. దయచేసి ఆ కాంట్రాక్టర్‌తో మాట్లాడండి. ఆ సమస్యను పరిష్కరిస్తే రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా విస్తరించేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. ఈ విషయంలో కోమటిరెడ్డి చొరవ తీసుకోవాలని' బండి సంజయ్ కోరారు.




# తరుగు పేరిట కోతలు

## పది రోజుల నుంచి ధాన్యం కొనుగోలు జరగట్లేదు

పత్తి కొనుగోలులో రూ. 3 వేల కోట్ల స్కామ్

సీఎంకు అందాల పోటీలపై శ్రద్ధ రైతుల మీద ఉన్నదా?

మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు

**సిద్దిపేట, మహా:** అకాల వర్షాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారం, పది రోజుల నుంచి కొనుగోలు ప్రక్రియ జరగడం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సిద్దిపేట మార్కెట్ యార్డ్‌లో పర్యటించారు. తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ, తడిసిన ధాన్యం వెంటనే కొనాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 10 రోజులుగా ఐకేపీ సెంటర్‌కు ధాన్యం తెచ్చినా కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. ధాన్యం కొనుగోలు చెయ్యక వడ్ల కుప్పల పైన రైతులు చనిపోతున్నారన్నారు. ఇప్పటి వరకు వడ్ల కుప్పలపైన 5 మంది రైతులు చనిపోయారని, వడ్ల కుప్పలపైన రైతులు చనిపోవడం ప్రభుత్వ హత్యలే అని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ, రైతుల పైన లేదని మండిపడ్డారు. క్వింటాల్ ధాన్యానికి 5 కేజీల తరుగు తీస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు మోసపోతున్నారని ఆరోపించారు. రైతులకు ప్రభుత్వ పెద్దలకు కనీసం ధైర్యం చెప్పడం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుళ్ళ పైన ఒట్టు పెట్టారని, దేవుళ్లు కూడా రైతులపై పగపట్టినటు కనబడుతుందని చెప్పారు.

**సీబీఐ విచారణ చేయాలి**

రైతులకు రైతు బంధు, రుణమాఫీ ఇచ్చామని ఫ్లెక్సీ కడుతున్నారని, హామీలు అమలు చేయడం లేదని గ్రామంలో ఫ్లెక్సీలు కట్టండంటూ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోవడం, అందాల పోటీల పైన ఉన్న ప్రేమ అన్నదాతల పైన ఉందా అంటూ ప్రశ్నించారు. సీసీఐ అధికారులు పత్తి కొనుగోలులో రూ. 3000 కోట్ల అవినీతి జరిగిందని, సీసీఐ పత్తి కొనుగోలుపై సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. 10 రోజులైనా వరి ధాన్యం డబ్బులు రావడం లేదని, తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. రైతుబంధు నిధులు విడుదల చేయాలని కోరారు. దేవుళ్లపై మీకు నమ్మకం ఉంటే రుణమాఫీ డబ్బులు రిలీజ్ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేయడం రాదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు.

# తెలంగాణ రుచి చూపించాలి

## మిస్ వరల్డ్ పోటీలకు స్పెషల్ సెక్యూరిటీ

- 116 దేశాల నుంచి అందమైన యువతులు
- ఎలాంటి లోటుపాట్లు లేకుండా వారికి ఆతిథ్యం
- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు
- మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో సమీక్ష



**హైదరాబాద్, మహా:** తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటా పరిచయం చేసేందుకు ఉపయోగపడే మిస్ వరల్డ్ 2025 వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మిస్ వరల్డ్ 2025 పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మే 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే ప్రపంచ స్థాయి పోటీల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా 116 దేశాలకు చెందిన యువతులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా వారికి ఆతిథ్యమివ్వాలని అధికారులను సూచించారు. పోటీదారులతో పాటు దేశ విదేశాల నుంచి ఈవెంట్ కవరేజీకి దాదాపు మూడు వేల మంది మీడియా ప్రతినిధులు హాజరవుతారన్నారు. వివిధ దేశాల నుంచి పోటీలకు వచ్చే వారిని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో స్వాగతించాలని, పోటీలు పూర్తయ్యేంత వరకు ఎక్కడా చిన్న పొరపాటు లేకుండా ఏర్పాట్లు ఉండాలని అధికారులను హెచ్చరించారు. పర్యాటక శాఖతో పాటు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, అధికారులందరూ సమర్థంగా తమకు అప్పగించిన బాధ్యతలు నిర్వహించాలని ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. మే 10 నుంచి 31వ తేదీ వరకు వరుసగా జరిగే కార్యక్రమాల షెడ్యూలుకు అనుగుణంగా భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతి కార్యక్రమానికి ఒక నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు.

**ప్రత్యామ్నాయ ప్రణాళికలు..**

మే 10వ తేదీన సాయంత్రం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ ప్రారంభోత్సవం నుంచి 31వ తేదీన జరిగే గ్రాండ్ ఫినాలే వరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చార్మినార్, లాడ్ బజార్, తెలంగాణ తల్లి, సెక్రటేరియట్ తో పాటు పలు పర్యాటక ప్రాంతాలను మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించనున్న నేపథ్యంలో అవసరమైన రవాణా, వసతులు కల్పించాలన్నారు. అనుకోని అవాంఛనీయ పరిస్థితులు తలెత్తినా వాటిని అధిగమించే ప్రత్యామ్నాయ ప్రణాళికలను అధికారులు రూపొందించుకోవాలని ఆదేశించారు. మిస్ వరల్డ్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్ అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ఈదురు గాలులు, వర్షాలు వచ్చినా గ్రేటర్ పరిధిలో ఇబ్బందులు తలెత్తకుండా జీహెచ్ఎంసీతో పాటు హైడ్రా విభాగాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాలు, బీసీ, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు, కస్తూర్బా పాఠశాలలకు చెందిన విద్యార్థులను కూడా ఒకరోజు మిస్ వరల్డ్ వేడుకలు చూపించాలని చెప్పారు. ఈ సమీక్షలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, డీజీపీ జితేందర్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నన్ను కోసుకుని తిన్నా పైసల్లేవు

## నెలకు 18,500 కోట్ల కంటే ఎక్కువ ఆదాయం లేదు

- ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే సమరం అంటూ ప్రకటనలా?
- గడ్డు పరిస్థితుల్లో ఉన్నాం..ఎవరిపై యుద్ధం? ప్రజల పైనా?
- ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాల నాయకులపై లేదా?
- ఎక్కడ అప్పు పుట్టట్లేదు.. ఢిల్లీలో అపాయింట్‌మెంట్ కోరితే ఇవ్వట్లేదు
- కొత్త అప్పులు పాత అప్పుల మిత్తీలకే పోతున్నయ్
- దివాళ తీయించి కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పండుకున్నడు
- మూడు నెలలకొకసారి బయటకొచ్చి ప్రభుత్వంపై విమర్శలు చేస్తుండు
- రియల్ హీరోస్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి హాట్ కామెంట్స్




**హైదరాబాద్, మహా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నన్ను కోసినా నెలకు రూ. 18 వేల 500 కోట్లకు మించి ఆదాయం లేదని, ఎట్లా పంచాలో మీరే చెప్పండి.. ఏ పథకాన్ని ఆపమంటారో మీరే సూచించండి అని ఉద్యోగ సంఘాల నాయకులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ఆర్థిక విధ్వంసం సృష్టించిందని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది.. పరిస్థితిని ఉద్యోగులు అర్థం చేసుకుని ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వంపై ఉద్యోగుల సమరం అని వార్తలొస్తున్నాయంటూ ఎవరిపై యుద్ధం? ప్రజల పైనా? అని ప్రశ్నించారు. ఇప్పటికే గడ్డు పరిస్థితుల్లో ఉన్నాం.. ఇప్పుడు సమ్మెలు చేస్తే రాష్ట్రం దివాళా తీస్తుందని చెప్పారు. ఉద్యోగులు రాజకీయ పార్టీల చేతుల్లో పావులుగా మారొద్దని విజ్ఞప్తి చేశారు. ఎలాంటి సమస్యలు ఉన్నా చర్చించాలన్నారు. వాటి పరిష్కారానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తామన్నారు. బంజారాహిల్స్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్‌లో సోమవారం జరిగిన రియల్ హీరోస్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడినపుడు అప్పులపై నెలకు 5 నుంచి 6 వందల కోట్లు మాత్రమే కట్టాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం ఎడాపెడా చేసిన అప్పులతో ప్రస్తుతం నెలకు అసలు, వడ్డీలు చెల్లించటానికే నెలకు రూ. 7 వేల కోట్ల రూపాయలు కట్టాల్సి వస్తోందన్నారు. ఉద్యోగులకు జీతభత్యాలు ఇవ్వటంతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే నెలకు 22 వేల 500 కోట్ల రూపాయలు ఖచ్చితంగా కావాలన్నారు. వస్తున్న ఆదాయం 18 వేల నుంచి 18వేల 500 కోట్లు దాటటం లేదని, అయినా ప్రభుత్వ ఉద్యోగులకు ఫస్ట్ తారీఖున జీతాలు చెల్లిస్తున్నట్టు చెప్పారు. సంక్షేమ పథకాలైన షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్, తెల్ల రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యంపై 500 రూపాయల బోనస్ కొనసాగిస్తున్నట్టు వివరించారు.

**తెలంగాణ నెంబర్ వన్..**

బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాది రూపాయల విలువ చేసే భూములను అమ్మిందని, తమ ప్రభుత్వం వచ్చాక ఒక్క గుంట భూమిని కూడా విక్రయించలేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జీతభత్యాలు, అప్పులు చెల్లించిన తర్వాత చేతిలో మిగులుతున్నవి కేవలం 6 వేల కోట్ల రూపాయలే అని అన్నారు. దీంట్లోనే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ధర్నాలు, సమ్మెలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలిపోతుందని, రాష్ట్రం దివాళా తీస్తుందన్నారు. అందుకే ఉద్యోగ సంఘాల నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నా మీ సమస్యలు ఏవైనా ఉంటే ఆర్థిక మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో చర్చించాలన్నారు. నిజాలు తెలుసుకోండి ఆ తరువాత మీరు ఎట్లా చెబితే అట్లా చేద్దామన్నారు. అలా కాకుండా వీధికెక్కి రచ్చచేస్తే వచ్చే పెట్టుబడులు కూడా ఆగిపోతాయన్నారు. నెలకు వెయ్యి కోట్లు నీటిపారుదల ప్రాజెక్టుల మీద ఖర్చు పెడితే 20 లక్షల ఎకరాలను సాగులోకి తీసుకు రావచ్చన్నారు. ఇదంతా తెలిసి కూడా పెద్ద మనిషి ఫార్మ్ హౌస్ నుంచి మూడు నెలలకొకసారి బయటకు వచ్చి పట్టరాని సంతోషంతో ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నాడని విమర్శించారు. అందుకే రాజకీయ పార్టీల నేతల చేతుల్లో పావులుగా మారకండి అంటూ ఆర్టీసీ, సింగరేణి, విద్యుత్, ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగులను కోరుతున్నన్నారు. శాంతిభద్రతలను పరిరక్షించడంలో తెలంగాణ పోలీసులు దేశం మొత్తం మీద నెంబర్ వన్ స్థానంలో నిలబడటం గర్వించదగ్గ విషయమన్నారు. రోజుకు 18 గంటలు ఎవరైనా పని చేస్తున్నారంటే అది పోలీసులే అని చెప్పారు. ఈ క్రమంలో కుటుంబాలకు కూడా సమయం కేటాయించలేకపోతున్నారని, పిల్లల చదువులపై దృష్టిని పెట్టలేక పోతున్నట్టు చెప్పారు. అందుకే మంచిరేవులలో అత్యంత విలువైన 50 ఎకరాల భూమిని కేటాయించి యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించినట్టు తెలిపారు.



# ప్రజా సేవ చేసేందుకు గొప్ప చాన్స్

## కొత్తతరం రాజకీయ నాయకులకు స్థిరత్వం

### టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. మన్మోహన్ సింగ్ ఫెలోషిప్ ఆవిష్కరణ

**హైదరాబాద్, మహా:** ప్రజాసేవ చేసేందుకు మన్మోహన్ సింగ్ ఫెలోషిప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కొత్త తరం రాజకీయ నాయకులకు స్థిరత్వం ఏర్పడటంతో తోడ్పాటు అందిస్తుందన్నారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మాట్లాడుతూ.. ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ బృహత్తర కార్యక్రమమైన ఫెలోషిప్ లాంచ్ చేయడం శుభపరిణామమని చెప్పారు. ప్రొఫెషనల్‌గా స్థిరపడిన తర్వాత రాజకీయాల్లో రావాలనుకునే వారికి ఫెలో షిప్ కార్యక్రమం ఓ మంచి అవకాశంగా భావిస్తున్నానని వివరించారు. టీపీసీసీ తరపున డాక్టర్ మన్మోహన్ సింగ్ ఫెలోషిప్ కార్యక్రమాన్ని చేపట్టినందుకు ఏఐపీసీ నాయకుల్ని అభినందిస్తున్నానని చెప్పారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రోద్బలంతోనే మన్మోహన్ సింగ్ రాజకీయాల్లోకి వచ్చారని, ఆయన పేరు మీద ఇలాంటి ప్రోగ్రాం నిర్వహించడం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తల సంక్షేమం పైనే ఎక్కువ ఫోకస్ ఉంటుందని మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు.



## హిందువులు కుటుంబ నియంత్రణ పాటించవద్దు

- వీలైనంత ఎక్కువ మంది పిల్లలను కనాలి
- ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**నిజామాబాద్, మహా:** హిందువులు కుటుంబ నియంత్రణ పాటించవద్దని, వీలైనంత ఎక్కువ మంది పిల్లలను కనాలని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి సోమవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. మన ధర్మాన్ని కాపాడుకోవాలంటే మనమంతా ఐక్యంగా ఉండాలన్నారు.


# సమ్మె చేయొద్దు

### ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటుంది

### సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారు: మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, మహా:** ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం ఈ మూడింటికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని, సమస్యలు తొలిగిపోతున్నాయి.. సమ్మె చేయవద్దని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో సోమవారం ఆర్టీసీ జేఏసీ చైర్మన్, టీఎంయూ జనరల్ సెక్రటరీ అశ్వద్ధామ రెడ్డిలతో పాటు ఆర్టీసీ సంఘాల నేతలు మంత్రితో భేటీ అయ్యారు. ఆర్టీసీ సమస్యలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ సమస్యలను ఎప్పుడైనా ప్రభుత్వం దృష్టికి తీసుకురావచ్చన్నారు. ఆర్టీసీ సమస్యలపై, ఆర్టీసీ సంక్షేమం కోరే ఎవరైనా ఎప్పుడైనా కలిసి సమస్యలు చెప్పుకోవచ్చని, మీకు ఎప్పుడు అందుబాటులోనే ఉంటానని స్పష్టం చేశారు. సమస్యలు వినడానికి తాను, ముఖ్యమంత్రి కార్యాలయం తలుపులు కూడా ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఆర్టీసీకి 16 నెలలుగా ఎన్నో మంచి కార్యక్రమాలు చేశామని, ఒక్కటైన ఇబ్బంది పెట్టమా? అన్నారు. ఆర్టీసీ సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారన్నారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు ఆర్టీసీని నిర్వీర్యం చేసిందన్నారు. ప్రభుత్వం ఆర్టీసీలో 3038 మంది ఉద్యోగులను రిక్రూట్ మెంట్ చేయడానికి అనుమతి ఇచ్చిందని తెలిపారు. కొత్త బస్సులు కొనుగోలు చేశామని, తార్నాక ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీగా మార్చామని వెల్లడించారు.



## సిటీలో భారీ వర్షం

**హైదరాబాద్, మహా:** హైదరాబాద్‌లో సోమవారం సాయంత్రం పలు చోట్ల ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. అబిడ్స్, కోఠి, బషీర్ బాగ్, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో వర్షం కురిసింది. పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఎమ్మెల్యే కాలనీ, కృష్ణానగర్ ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసింది. అలాగే మరో మూడు రోజుల పాటు రాష్ట్రంలో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది.

# రేవంత్ నాకు మంచి ఫ్రెండ్

### ఆయనతో నాకు విబేధాలు లేవు

### సీఎం కాబట్టే వారిని ప్రశ్నిస్తున్నాం.. ఎంపీ ఈటల రాజేందర్



**హైదరాబాద్, మహా:** తెలంగాణను రోల్ మోడల్‌గా చెప్పుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో ఎందుకున్నట్లని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి తనకు మంచి మిత్రుడని, ఆయనకు, తనకు మధ్య ఎలాంటి విబేధాలు లేవన్నారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము రేవంత్‌ను ప్రశ్నించేది.. ఆయన ముఖ్యమంత్రి కాబట్టేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు తప్పా ఎక్కడా పాలక మండళ్లు లేవని, పాలక మండళ్లు లేకపోవడంతో పాలన అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ కార్యదర్శులే సొంతంగా ఖర్చు పెట్టుకుంటున్న పరిస్థితి నెలకొందన్నారు. రేవంత్ కు రాష్ట్రాన్ని పాలించే నైతిక హక్కు ఉందా అని ఆయన నిలదీశారు. నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు రాకపోతే ఊరుకునే పరిస్థితి లేదని హెచ్చరించారు. అకాల వర్షాలతో వరి ధాన్యం తడిసి ముద్దైందని, ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాల్సిన అవసరముందని డిమాండ్ చేశారు. తాము అందాల పోటీలకు వ్యతిరేకం కాదని, కానీ ముందు విద్యార్థులు, రైతుల సమస్యలు పరిష్కరించాలని ఆయన సూచించారు.




## ఉత్తర తెలంగాణలో భూప్రకంపనలు

- కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో కంపించిన భూమి
- రిక్టర్ స్కేలుపై 3.8 తీవ్రతగా నమోదు
- ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీసిన జనం

**కరీంనగర్, మహా:** రాష్ట్రంలో భూమి కంపించింది. కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, వేములవాడ, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో భూప్రకంపనలు వచ్చాయి. భయంతో ప్రజలు బయటికి పరుగులు తీశారు. రెండుసార్లు భూమి తీవ్రంగా కంపించిందని స్థానికులు అంటున్నారు. కరీంనగర్‌తో పాటు శివారు ప్రాంతాల్లో భవనాలు, ఇండ్లు కంపించాయి. చొప్పదండి, గంగాధర, రామడుగు మండలాల్లో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. నిర్మల్ జిల్లాలోనూ పలు చోట్ల భూప్రకంపనలు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. సోమవారం సాయంత్రం సుమారు 6:52 నిమిషాలకు భూమి రెండు సార్లు కంపించిందని స్థానికులు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సైతం భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై 3.5 గా భూకంప తీవ్రత నమోదు అయ్యింది. దీంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ప్రజలు ఇళ్లలోంచి బయటకు పరుగులు తీశారు. నాలుగు నెలల వ్యవధిలో రెండోసారి.. ఇళ్లలోని సామాగ్రి సైతం కదిలిపోవడంతో ప్రజలు ఏం జరుగుతుందో అర్థం కాక భయంతో బయటకు పరుగులు తీశారు. ఉమ్మడి జిల్లాలో నాలుగు నెలల వ్యవధిలో ఇలా భూమి కంపించడం రెండోసారి, దీంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా చొప్పదండి, గంగాధర, రామడుగు మండలాల్లో కొన్ని సెకన్ల పాటు భూప్రకంపనలు వచ్చాయి.




## మాక్ డ్రిల్స్ నిర్వహించండి

### పహల్గాం దాడి నేపథ్యంలో కేంద్రం అప్రమత్తం

### భద్రతా సంసిద్ధతను సమీక్షించాలని రాష్ట్రాలకు సూచన

**ఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడితో భారత్ పాక్ మధ్య ఉద్రిక్త వాతావరణం కొనసాగుతున్న వేళ రాష్ట్రాలకు కేంద్రం కీలక సూచనలు చేసింది. దేశ భద్రతలో పౌరులను సమాయత్తం చేసేందుకు బుధవారం (మే 7న) మాక్ డ్రిల్స్ నిర్వహించాలని కొన్ని రాష్ట్రాలకు కేంద్ర హోంశాఖ సూచించింది. భద్రతా సన్నద్ధతపై పౌరులకు అవగాహన కల్పించాలని, అత్యవసర సమయాల్లో ఎలా స్పందించాలో తెలపాలని పేర్కొంది. శత్రు దాడి జరిగినప్పుడు విద్యార్థులు, యువకులు స్వీయ రక్షణతో పాటు ఎలా ప్రతిస్పందించాలో అవగాహన కల్పించాలి తెలిపింది. పాకిస్థాన్‌పై భారత్ ప్రతీకార దాడులు చేయొచ్చనే అంచనాలు నెలకొన్న తరుణంలో కేంద్ర హోంశాఖ ఈ తరహా ఆదేశాలు ఇవ్వడం గమనార్హం. పాక్ సైతం ప్రతిదాడికి దిగితే అందుకు ముందుగానే రాష్ట్రాలను సిద్ధం చేస్తున్నట్లు కనబడుతోంది. శత్రు దేశం దాడి చేస్తే ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై సన్నద్ధతా కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొంది. ఎయిర్ రైడ్ హెచ్చరిక సైరెన్ల పనితీరును పరీక్షించాలని ఆదేశించింది. అత్యవసర సమయాల్లో ఎలా స్పందించాలో పౌరులకు తెలపాలని కోరింది.

# బీఆర్ఎస్‌లో కుర్చీ పంచాయితీ

### హరీశ్ కాంగ్రెస్‌లోకి రావడానికి ప్లాన్ చేశారు


### వైఎస్సార్ బతికి ఉంటే కచ్చితంగా వచ్చేవారు

### గులాబీ పార్టీలో గ్రూపు తగాదాలు తారాస్థాయికి చేరాయి

### కుల గణనపై బీజేపీ ఏనాడూ నోరు విప్పలేదు

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాట్ కామెంట్స్

**హైదరాబాద్, మహా:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కాంగ్రెస్‌లోకి రావడానికి గతంలో ప్రయత్నం చేశారని, దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బతికి ఉంటే ఆయన ఇప్పటికి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేవారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం సీఎల్పీ మీడియా పాయింట్‌లో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. హరీశ్ రావు కాంగ్రెస్‌లోకి వచ్చే విషయంపై ఏమైనా ఉంటే అధిష్ఠానం చూసుకుంటుందని, బీఆర్ఎస్‌లో తన ప్రాముఖ్యం తగ్గిపోయిందని కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్‌లో కుటుంబ కలహాలు ఉన్నాయని, తాము ఎప్పటి నుంచో చెబుతున్నామని అన్నారు. హరీశ్ రావును సోషల్ మీడియాలో కేటీఆర్ అన్ ఫాలో చేశారని వ్యాఖ్యానించారు. ఆ పార్టీలో గ్రూప్ తగాదాలు తారాస్థాయికి చేరాయని ఆరోపించారు. బీఆర్ఎస్‌లో కుర్చీ పంచాయితీ నడుస్తోందని విమర్శించారు. ఒక వైపు కవిత, మరో వైపు కేటీఆర్, ఇంకో వైపు హరీశ్ రావు ఇలా గ్రూప్ తగాదా నడుస్తుందని కామెంట్స్ చేశారు. బీసీ కులగణన కాంగ్రెస్ పేటెంట్ అని ఆది శ్రీనివాస్ ఉద్ఘాటించారు. గతంలో ప్రతీ పేదవాడికి ఏది కావాలో గుర్తించి కాంగ్రెస్ అందించిందని తెలిపారు. కులగణనపై ఎన్నో ఏళ్లుగా డిమాండ్ ఉందని, దానిని తమ ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. కుల గణనపై బీజేపీ ఏనాడూ నోరు విప్పలేదని చెప్పారు. తాము కులగణన చేసిన తర్వాత బీజేపీ దిగి వచ్చిందని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలు కాంగ్రెస్ వైపు చూస్తుండటంతో బీజేపీ కుయుక్తులు చేస్తోందని విమర్శలు చేశారు. రాష్ట్రంలో కులగణన కాదు, సర్వే చేశారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అంటున్నారని అన్నారు.



# చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్‌గా చంద్రశేఖర్ రెడ్డి

## సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, మహా:** రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్‌గా సీనియర్ ఐఎఫ్ఎస్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి నియమితులయ్యారు. గవర్నర్ నుంచి అనుమతి లభించడంతో సీఎస్ రామకృష్ణారావు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. 1991వ సంవత్సరం బ్యాచ్‌కు చెందిన చంద్రశేఖర్ రెడ్డి స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం బోరేగావ్ గ్రామం. ప్రస్తుతం ఆయన సీఎం రేవంత్ రెడ్డి పేషీలో ప్రిన్సిపల్ సెక్రటరీ హోదాలో ఉన్నారు. దాంతోపాటు అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్‌గా అదనపు బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్నారు.



Z కేటగిరీ

# ఎదురులేని మనిషిగా రేవంత్ ఎలా మారారు?

అత్యంత తక్కువ కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇమేజ్ పెరిగిపోయింది. పార్టీ లోపలా,వెలుపలా ఆయనంటే గిట్టని వారికి ఈ పరిణామం మింగుడు పడనిది. పైగా 'కులగణన' వల్ల ఆయన గ్రాఫ్ హైకమాండ్ దగ్గర పరపతి అనూహ్యంగా పెరిగింది. రాహుల్ గాంధీ ఆశించిన రీతిలో రేవంత్ రెడ్డి నడుచుకుంటున్నందున,తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో ఆయన ఇక తిరుగులేని నాయకునిగా అవతరించారు.


కాంగ్రెస్ పార్టీలో ఇక పాత తరానికి కాలం చెల్లిందని,కొత్త తరం రావాలని రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గొప్పప బూస్టింగ్ వంటిది. తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో కొత్తతరం ప్రతినిధిగా రేవంత్ అవతరించారు.పార్టీలో ఎప్పుడు చేరామన్నది కాకుండా,ఎన్నో అవరోధాలు,అడ్డంకులు,ఆటుపోట్లను తట్టుకొని, ఎదుర్కొని, నిలబడి,కేసీఆర్ తో కలబడి అత్యంత తక్కువ సమయంలో ముఖ్యమంత్రి పదవి చేబట్టడం రేవంత్ రెడ్డికే సాధ్యమైంది.

అత్యంత తక్కువ కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇమేజ్ పెరిగిపోయింది. పార్టీ లోపలా,వెలుపలా ఆయనంటే గిట్టని వారికి ఈ పరిణామం మింగుడు పడనిది. పైగా 'కులగణన' వల్ల ఆయన గ్రాఫ్ హైకమాండ్ దగ్గర పరపతి అనూహ్యంగా పెరిగింది. రాహుల్ గాంధీ ఆశించిన రీతిలో రేవంత్ రెడ్డి నడుచుకుంటున్నందున,తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో ఆయన ఇక తిరుగులేని నాయకునిగా అవతరించారు. రాహుల్ గాంధీకి,రేవంత్ కు పొసగడం లేదనో,ఇద్దరి మధ్య 'గ్యాప్' ఏర్పడిందనో జరుగుతున్న ప్రచారం బూటకమని తేలిపోయింది. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశం సీఎం రేవంత్ ను ప్రశంసించడమే ఇందుకు ఉదాహరణ. పార్టీలో రేవంత్ ను ఇంతకాలం తక్కువ అంచనా వేస్తూ వచ్చిన వారు దిగ్భ్రాంతి నుంచి తేరుకోలేకపోతున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరడం మొదలుకొని,ముఖ్యమంత్రి పదవిని చేబట్టడం వరకు రేవంత్ 'సర్జికల్ స్ట్రయిక్' చేసినట్లుగానే భావించాలి.

పరిపాలనలో అనుభవం లేకపోయినా పాలనా పరమైన వ్యవహారాల్లో తన ముద్ర వేస్తున్నారు. సొంతంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని రేవంత్ పై కొన్ని సార్లు విమర్శలు ఎదురవుతున్నా ఆ నిర్ణయాలకు ప్రజామోదం లభిస్తున్నది. ఆయన సీఎంగా బాధ్యతలు చేపట్టిన తొలినాళ్లలో కొందరు పార్టీ సీనియర్లు,మంత్రులు 'ఆయనతో ఏమవుతుంది? పరిపాలన అనుభవమే లేదు' అని అనుకున్నారు.హైడ్రా వంటి కొన్ని నిర్ణయాలు ఇంటా,బయటా రేవంత్ పై విమర్శలకు దారితీశాయి. కానీ ఆయన వెనక్కి తగ్గలేదు.విద్య,వైద్యం,ఉద్యోగాల కల్పన వంటి రంగాలను తన ప్రాధమ్యాలుగా సీఎం నిర్ణయించుకున్నారు.గొప్పగా పరిపాలించేందుకు,జనరంజకమైన విధాన నిర్ణయాలు తీసుకోవడానికి,80 వేల పుస్తకాలు చదవవలసిన అవసరం లేదని,అది వరకు కనీసం మంత్రిగానయినా పనిచేసి ఉండవలసిందేనని రేవంత్ రెడ్డి రుజువు చేశారు .దేశంలోని అత్యంత శక్తిమంతులైన ముఖ్యమంత్రుల జాబితాలో 8 వ స్థానాన్నికైవసం చేసుకోవడం సాధారణ విషయం కాదు.ప్రజల సమస్యల పట్ల అవగాహన,సమాజం పట్ల ప్రేమతో పాటు నాయకత్వ ప్రతిభ రేవంత్ రెడ్డిని ఉన్నత శిఖరాలకు చేర్చుతోంది.

కాంగ్రెస్ పార్టీలో ఇక పాత తరానికి కాలం చెల్లిందని,కొత్త తరం రావాలని రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గొప్పప బూస్టింగ్ వంటిది.తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో కొత్తతరం ప్రతినిధిగా రేవంత్ అవతరించారు. పార్టీలో ఎప్పుడు చేరామన్నది కాకుండా,ఎన్నో అవరోధాలు,అడ్డంకులు,ఆటుపోట్లను తట్టుకొని,ఎదుర్కొని,నిలబడి,కేసీఆర్ తో కలబడి అత్యంత తక్కువ సమయంలో ముఖ్యమంత్రి పదవి చేబట్టడం రేవంత్ రెడ్డికే సాధ్యమైంది.ఆయన వెంట ఎంపీలు కొత్తతరానికి చెందిన కిరణ్ కుమార్ రెడ్డి చామల,వంశీకృష్ణ గడ్డం,అనిల్ కుమార్ యాదవ్,ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్,వెంకట్, పార్టీ నాయకుడు డాక్టర్ రోహిణ్ రెడ్డి వంటి వాళ్ళు గట్టిగా నిలబడి ఉన్నారు.మంత్రులలో ఒకరిద్దరు మినహా మిగతావారంతా సీఎంకు వెన్నుదన్నుగా ఉన్నారు.ఆ 'ఒకరిద్దరు' ముఖ్యమంత్రి పదవి కోసం పగటి కలలు కంటున్నట్టు గాంధీభవన్ లో ఒక టాక్ నడుస్తోంది.రేవంత్ మార్పును కోరడమంటే కాంగ్రెస్ పతనానికి బీహం వేసినట్లేనన్నది కాంగ్రెస్ లోనే కాదు,ఎర్రవల్లి ఫార్మ్ హౌజ్ లోనూ చర్చజరుగుతోంది.

''పదేళ్ల క్రితం అనుసరించిన రాజకీయ సూత్రాలు ,అప్పుడు ప్రభావశీలంగా ఉన్న విధానాలు ఇప్పుడు పనికిరావు.రాజకీయాల్లోకి కొత్త తరం రావాలి. ప్రజలతో నేరుగా సంబంధాలు నెరపాలి.ప్రస్తుత సమాజంలో ఉత్పన్నమవుతున్న కొత్త తరహా ఆలోచనలకు అనుగుణంగా ఇప్పటి రాజకీయాలు ఉండాలి'' అని భారత్ సమ్మిట్ లో రాహుల్ గాంధీ అన్నారు.''కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు 4వేల కిలోమీటర్ల 'భారత్ జోడో' పాదయాత్ర సందర్భంగా మాతో వేలాది మంది కలిసి వచ్చారు. చాలా మంది నాతో మాట్లాడేవారు.అప్పుడే 'వినడం' నేర్చుకున్నా. పాదయాత్రలో కొన్ని రోజుల తర్వాత నేను మాట్లాడడం మాని, వినడానికే ప్రాధాన్యమిచ్చా.ప్రజలకు ఏదైనా చెప్పాలనుకుంటే ఇదే చాలా ప్రభావవంతమైన విధానం'' అని కూడా ఆయన వినమ్రంగా చెప్పారు.



తాము కేవలం చెబుతామని,ప్రజలు వినవలసిందే అని ఎంతోమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుకుంటారు.లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ వ్యాఖ్యలతో వారందరికీ కనువిప్పు కలగాలి.ప్రజలకు ఏమి కావాలో,ప్రజలు చెప్పేది వింటేనే తెలుస్తుంది.చెప్పడం కాదు,'వినడం' నేర్చుకోవాలి.అలవాటు లేకపోతే ఎలా వినాలో అభ్యసించాలి.''మనం విత్తనాల లాంటి వాళ్ళం. ప్రజలు నేల లాంటి వారు.మనం ఎక్కడికి వెళ్లినా ప్రజలతో ఐక్యం కావాలి.పునాదుల నుంచి వారి మధ్య వికసించాలి'' అని మావో జెడాంగ్ అన్నాడు. మావో కొటేషన్లలో గొప్ప కొటేషన్ ఇది.'ప్రజల నుంచి ప్రజల వద్దకు' అనే మావో నినాదం చాలా పాపులర్.అంటే ప్రజల నుంచి నేర్చుకొని తిరిగి ఆ ప్రజలకు తమ పంథాను మేళవించి వివరించాలి అని మావో చెప్పాడు.మావో తో రాహుల్ గాంధీని పోల్చడం సరైంది కాదు.కానీ తన అనుభవం నుంచి నేర్చుకున్న,తెలుసుకున్న విషయాన్ని పార్టీ శ్రేణులకు రాహుల్ సూటిగా చెప్పడంలో సక్సెస్ అయ్యారు.సోషల్ మీడియా,ఇతర కమ్యూనికేషన్ మాధ్యమాల ద్వారా ప్రజలు ఏం చెబుతున్నారో వినలేపోయామని రాహుల్ ఒప్పుకున్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచిపోయినా సోషల్ మీడియాలో ఆ పార్టీ బాగా వెనుకబడిపోయింది.ఇందుకు గల కారణాలేమిటో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,సీనియర్ నాయకులు, మంత్రులు లోతుగా విశ్లేషించుకోవలసి ఉన్నది. అటు ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ద్వారా నిరంతరం ప్రజల్లో ఉంటోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నూరిపోస్తోంది.ఎలా చెబితే జనం నమ్ముతారో,జనాన్ని ఎట్లా నమ్మించాలో కేసీఆర్ కు,ఆయన కుటుంబ సభ్యులకు మినహా మరెవరికీ అలాంటి నైపుణ్యం ,ప్రతిభా లేవు.'గోరంతలు కొండంతలు' అనేది చిన్న మాట.కేసీఆర్ పార్టీ చేసే ప్రచారం అంతకు మించి ఉంటుంది.ఏ ప్రచార కార్యక్రమానికయినా ధనబలం పుష్కలంగా ఉంటేనే జనంలోకి వేగంగా తీసుకువెళ్ళడానికి వీలవుతుంది.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు,కేసీఆర్ కు వ్యతిరేకంగా సోషల్ మీడియా రేవంత్ వెనుక బలంగా నిలబడింది.అధికారంలోకి వచ్చిన తర్వాత సామాజిక మాధ్యమాలను పెద్దగా పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నవి.మరోవైపు నాలుగయిదు వందల మందికి పైగా సోషల్ మీడియా కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ కోసం పనిచేస్తున్నట్టు ఒక ప్రచారం ఉన్నది.అయితే అంతమంది సీఎంకు అనుకూలంగా పనిచేస్తున్నప్పటికీ బిఆర్ఎస్ ను ఎందుకు బలంగా ఢీ కొనలేకపోతున్నారో, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న,చేబుతున్న పథకాల గురించిన ప్రచారం ఎందుకు జరగడం లేదో సీఎం రేవంత్ తెలుసుకోవలసి ఉన్నది.

కాంగ్రెస్ మళ్లీ తన పూర్వవైభవాన్ని గుర్తుచేసుకోవడం కాదు,తాను ఎప్పుడు,ఎక్కడ దారి తప్పిందన్న విషయమై అంతర్మథనం చేసుకోవలసి ఉన్నది. ఒకప్పటి స్వాతంత్ర్య సమరయోధుల స్మారక స్థలాల మధ్య సమావేశాలు నిర్వహించడం,వారి చిత్రపటాలకు పూలమాలలు వేయడంతోనే సరిపోదు.వారి నాయకత్వ మహోన్నత స్ఫూర్తిని ప్రజల్లో వ్యాప్తి చేసేందుకు తామేమి చేయగలమో కాంగ్రెస్ నాయకులు ఆలోచించాలి. దేశభక్తి, జాతీయవాదం,హిందూత్వ కలగలిపి బీజేపీ ప్రచారం చేసుకుంటుంటే తామెందుకు నిస్సహాయంగా చూస్తూ ఉండిపోయామో ఆలోచించాలి. సైద్ధాంతికంగా భిన్న స్వరాలకు కాంగ్రెస్ వేదికగా మారాలి. అతివాద,మితవాద స్వరాలకు ఆస్కారం కల్పించాలి.1955లో హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు జేబీ కృపలానీ కేవలం హిందూ మతం కోసమే చట్టం చేయడం సరికాదని విమర్శించారు. షాబానో కేసు,అయోధ్య నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించడం నుంచి ఇప్పటి వరకూ మతం విషయమై కాంగ్రెస్ సైద్ధాంతికంగా డోలాయమాన పరిస్థితిలో ఉన్నది.వర్తమాన పరిస్థితుల నేపథ్యంలో కాంగ్రెస్ సంస్థాగతంగా పటిష్ఠం కావడమే కాదు,సైద్ధాంతిక స్పష్టత ఏర్పర్చుకోవడంపై దృష్టి పెట్టాలి. క్రింది స్థాయి నుంచి పార్టీలో జవజీవాలు కల్పించాల్సి ఉన్నది. గ్రామ స్థాయినుంచి పార్టీని బలోపేతం చేయాల్సి ఉన్నది. దళితులు,వెనుకబడిన వర్గాలు మళ్లీ కాంగ్రెస్ పట్టులోకి వచ్చేందుకు ఏమిచేయగలమా అని ఆ పార్టీ నాయకులు ఆలోచించాలి.

కాంగ్రెస్ పార్టీ జనంలో కదలిక తీసుకురాగలిగిన పరిస్థితిలో ఉన్నదా లేదా, తెచ్చేందుకు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి అని ఆ పార్టీ నాయకులు చర్చించుకోవాలి. జనంలో కదలిక రావాలంటే జనాన్ని 'ఆవహింపచేసే ఒక సిద్ధాంతం' అవసరం. భారతీయ జనతాపార్టీకి ఒక సైద్ధాంతిక భూమిక ఉన్నది. పద్ధతి ప్రకారం ఆ పార్టీ తన సిద్ధాంతాన్ని జనంలో ఆవహింపచేస్తున్నది.కాంగ్రెస్ వారసత్వాన్నీ,సిద్ధాంతాన్నీ, ఆ పార్టీ నాయకుల చరిత్ర పుటల్లోంచి తొలగించి తన సిద్ధాంతాన్ని,భావజాలాన్ని ప్రవేశ పెట్టేందుకు బిజెపి పకడ్బందీగా పనిచేస్తోంది. కాంగ్రెస్ పార్టీకి ఎన్నో ఏండ్లుగా ఓటు బ్యాంకు అయిన దళితులు,ఆదివాసీలను తన వైపునకు తిప్పుకునేందుకు,ఓబీసీలను ఆకర్షించేందుకు బిజెపి ప్రణాళికా బద్ధంగా పనిచేస్తోంది.ప్రతి రాష్ట్రంలోనూ పలుకుబడిగల వివిధ వర్గాల నాయకులు బిజెపిలో చేరేందుకు ఉత్సాహం ప్రదర్శిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ కానీ,ఆ పార్టీతో కలిసి పనిచేసే శక్తులు కానీ 'ఒక ప్రత్యామ్నాయ రాజకీయ సిద్ధాంతాన్ని' పటిష్ఠం చేసుకుని దాన్ని జనంలో ఉధృతంగా ప్రవేశపెట్టకపోతే ఆ పార్టీకి ఊపు వచ్చే అవకాశాలు లేవు. బలమైన ప్రత్యామ్నాయ రాజకీయ విధానాన్ని రూపొందించి జనంలోకి తీసుకువెళ్లగలిగిన నాయకులు,ముఖ్యంగా యువతరం ఆ పార్టీకి అవసరం.

అంబేద్కర్,మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి, పివి నరసింహారావు వంటి నాయకులను బిజెపి 'సొంతం'చేసుకుంటోంది.ఈ పరిణామాల పట్ల కాంగ్రెస్ పార్టీ నిస్సహాయంగా చూస్తూ ఉండిపోవలసి వస్తోంది.భారత దేశ స్వాతంత్ర్య అమృత ఉత్సవాలను కేంద్రం, బిజెపి పెద్ద ఎత్తున నిర్వహించడం ఒక ఘటన.స్వాతంత్ర్య సమరయోధులను బీజేపీ స్మరిస్తుండడం ఆశ్చర్యకరం. పైగా తమ పార్టీయే స్వాతంత్ర్యం తెచ్చిందని బీజేపీ చేస్తున్న ప్రచారం ప్రజల్లోకి బలంగా వెడుతోంది. తన మార్కు దేశభక్తిని బిజెపి జనంలోకి రంగరించి వదులుతున్నారు. దేశభక్తి గురించి మాట్లాడే సమర్థమైన నాయకుల కొరత కాంగ్రెస్ పార్టీకి ఉన్నది. వారసత్వ బలహీనతలనుంచీ, వంధిమాగధత్వం నుంచీ, కోటరీల రాజకీయాలు చేసే స్వార్ధపర నాయకుల నుంచీ, ఒకర్నొకరు వెన్నుపోట్లు పొడుచుకునే సంస్కృతి నుంచీ, పైరవీ కారులనుంచీ,దళారులనుంచీ కాంగ్రెస్ తనను తాను విముక్తి కావలసి ఉన్నది. కాంగ్రెస్ 'సమకాలీనత్వాన్ని' కోల్పోతున్నది. వామపక్ష పార్టీల్లాగా గతంలో జీవిస్తోందన్న అభిప్రాయం మేధావుల్లో వ్యక్తమవుతున్నది.పూర్తిగా తనను ప్రక్షాళనం చేసుకొని,కాయకల్ప చికిత్స చేసుకొని జనంలోకి వెళ్లగలిగే నాయకులు,కార్యకర్తలను తయారు చేసుకున్నప్పుడే కాంగ్రెస్ పార్టీ బతికి బట్ట కడుతుంది.



**- ఎస్.కే.జకీర్, సీనియర్ జర్నలిస్ట్**

కాగా వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ సహా హేమాహేమీలందరూ పది రోజుల పాటు రెండేళ్ల కిందట ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ చెప్పే మాటల్ని ఆసక్తిగా విన్నారు.సీనియర్ నేతలతో పాటు ముఖ్యమంత్రులను కూడా సోనియా పిలిపించి ప్రశాంత్ కిషోర్ చెప్పింది వినమని కోరారు.అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో పరాజయం చెందిన తర్వాత,కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు ప్రశ్నార్థకమైన తర్వాత దిక్కుతోచని స్థితిలో పార్టీ నాయకులు ప్రశాంత్ కిషోర్ మాటలు వినేందుకు ముందుకు వచ్చారు.తలలు పండిన నాయకులు సైతం ఈ 45 సంవత్సరాల యువకుడి ప్రజంటేషన్ చూసి నివ్వెరపోయారు.పీకే చెప్పినవన్నీ కాంగ్రెస్ నాయకులకు తెలుసు. ప్రజలతోనూ, కార్యకర్తలతోనూ పార్టీ అధిష్ఠానం సంబంధాలు కోల్పోయిందని పీకే విశ్లేషించినట్టు అప్పట్లో వార్తా కథనాలు వెలువడ్డాయి.

బహుశా ఈ నేపథ్యంలోనే ఇటీవల గుజరాత్ లో జరిగిన ఏఐసీసీ,సిడబ్ల్యుసి సమావేశాల్లో రాహుల్ గాంధీ ప్రసంగాన్ని అర్థం చేసుకోవాలి.ఇకపై హైకమాండ్ తన నిర్ణయాలు కింది స్థాయిలో రుద్దబోదని,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు ప్రాధాన్యం ఇవ్వనున్నామని,ఎన్నికల సమయాల్లో అభ్యర్థుల ఎంపిక విషయంలో డీసీసీ అధ్యక్షుల అభిప్రాయానికి అత్యంత విలువ ఇస్తామని ఆయన ప్రకటించారు. ప్రజలు,పార్టీ కార్యకర్తలతో హైకమాండ్ 'కనెక్టు' కావడానికి ఇది మంచి మార్గం.దీని వల్ల అయినదానికీ ,కానిదానికీ ఢిల్లీకి రాకపోకలకు బ్రేకు పడుతుంది. రాష్ట్రాల్లో పరిస్థితిని బట్టి ఆయా రాష్ట్ర పార్టీ సారథులు నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ ఇవ్వాలి.తమ చేతుల్లోనే రిమోట్ కంట్రోల్ ఉంచుకునే వైఖరికి కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ స్వస్తి పలకడం అంత సులభం కాదని రాజకీయపరిశీలకులు అంటున్నారు.

గుజరాత్ లో రాహుల్ గాంధీ ప్రసంగం నిజంగా ఆచరణలోకి వస్తే అద్భుతమైన ఫలితాలు రావచ్చు. ముఖ్యంగా పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పార్టీ నిర్ణయాల్లో ముఖ్యమంత్రికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వవలసిన అవసరం ఉన్నది.ఉదాహరణకు తెలంగాణలో మంత్రివర్గ విస్తరణలో విపరీతమైన జాప్యం జరగడం పార్టీ భవిష్యత్తుకు మంచిది కాదు.ఖాళీగా ఉన్న ఆరు మంత్రిపదవులు భర్తీ చేసే విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి కొందరు సీనియర్లు 'అడ్డు' తగులుతున్నారు.దీంతో హైకమాండ్ పైనే సీఎం భారం వేశారు.హైకమాండ్ కూడా నిర్ణయం తీసుకోలేక సతమతమవుతోంది.కేబినెట్ విస్తరణ చేయడంలో రేవంత్ విఫలమవుతున్నారని పార్టీ లోపలా,వెలుపలా విమర్శలు వెల్లువెత్తడానికి ఆస్కారం కలుగుతోంది.రేవంత్ నాయకత్వ ప్రతిభ,శక్తి సామర్థ్యాలపై ప్రశ్నలు తలెత్తుతున్నవి.అందరినీ సంతృప్తి పరచడం హరిహరాదులకు కూడా కష్టమే.మంత్రి పదవి రాని వారిలో అలకలు,అసంతృప్తి,నిరసనలు సహజమే.వారి సామర్థ్యాన్ని బట్టి,ప్రజల్లో ఉన్న పలుకుబడి,కార్యకర్తలతో ఉన్న కనెక్టివిటీ,వారి వలన పార్టీకి కలిగే ప్రయోజనాలు,సామాజిక వర్గం వంటి పలు విషయాలను ప్రామాణికంగా తీసుకొని నచ్చజెప్పి,ప్రత్యామ్నాయంగా వేరే పదవులను ఇవ్వవలసి ఉంటుంది.

ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ద్వారా నిరంతరం ప్రజల్లో ఉంటోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నూరిపోస్తోంది.ఎలా చెబితే జనం నమ్ముతారో,జనాన్ని ఎట్లా నమ్మించాలో కేసీఆర్ కు,ఆయన కుటుంబ సభ్యులకు మినహా మరెవరికీ అలాంటి నైపుణ్యం,ప్రతిభా లేవు.'గోరంతలు కొండంతలు' అనేది చిన్న మాట.కేసీఆర్ పార్టీ చేసే ప్రచారం అంతకు మించి ఉంటుంది.ఏ ప్రచార కార్యక్రమానికయినా ధనబలం పుష్కలంగా ఉంటేనే జనంలోకి వేగంగా తీసుకువెళ్ళడానికి వీలవుతుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు,కేసీఆర్ కు వ్యతిరేకంగా సోషల్ మీడియా రేవంత్ వెనుక బలంగా నిలబడింది.అధికారంలోకి వచ్చిన తర్వాత సామాజిక మాధ్యమాలను పెద్దగా పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నవి.

గుజరాత్ లో రాహుల్ గాంధీ ప్రసంగం నిజంగా ఆచరణలోకి వస్తే అద్భుతమైన ఫలితాలు రావచ్చు.ముఖ్యంగా పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పార్టీ నిర్ణయాల్లో ముఖ్యమంత్రికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వవలసిన అవసరం ఉన్నది.ఉదాహరణకు తెలంగాణలో మంత్రివర్గ విస్తరణలో విపరీతమైన జాప్యం జరగడం పార్టీ భవిష్యత్తుకు మంచిది కాదు. ఖాళీగా ఉన్న ఆరు మంత్రిపదవులు భర్తీ చేసే విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి కొందరు సీనియర్లు 'అడ్డు' తగులుతున్నారు. దీంతో హైకమాండ్ పైనే సీఎం భారం వేశారు.

రచనలకు ఆహ్వానం
ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
74369 39999

# డాక్టర్ నిర్లక్ష్యం కారణంగా ఇద్దరు కవలలు మృతి

## ఫోన్ లోనే వైద్యం వికటించి ఇద్దరు చిన్నారుల మృతి

- చిన్నారుల మృతితో విలపిస్తున్న కుటుంబ సభ్యులు
- తనకేం పట్టనట్టుగా వ్యవహరిస్తున్న డాక్టర్
- ఇదే హాస్పిటల్లో గతంలోనూ ఒక దారుణం
- కూ.ని ఆపరేషన్ వికటించి మళ్లీ గర్భం









**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ఇబ్రహీంపట్నం మంచాల్ రోడ్ లోని విజయలక్ష్మి హాస్పిటల్ లో దారుణం చోటుచేసుకుంది. వైద్యం వికటించి కవల మగ పిల్లలు ఇద్దరు మృతి చెందడం జరిగింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందినట్లు బంధువుల ఆరోపిస్తున్నారు. ఇబ్రహీం పట్నం మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన కీర్తిన అనే మహిళ గర్భవతి అని తెలిసిన నాటి నుంచి, ఇబ్రహీంపట్నంలోని విజయలక్ష్మి హాస్పి టల్ లో ప్రతినెల, ఇదే హాస్పిటల్లో వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగిందని తెలిపారు. సదరు మహిళలకు గర్భంలో కవలలు ఉన్నారని వైద్యులు తెలపడం జరిగిందన్నారు. ఆదివారం ఉదయం 4 గంటల సమయంలో గర్భిణీకి కడుపులో నొప్పిగా ఉందని విజయలక్ష్మి హాస్పిటల్ అనూష రెడ్డిని ఫోన్ ద్వారా సంప్రదించగా ఆమె నేను వస్తున్నాను, పేషెంట్ ను హాస్పిటల్కు తీసుకురామ్మని తెలపడంతో, ఆరు గంటల సమయంలో ఐదు నెలల గర్భిణి కీర్తనను విజయలక్ష్మి హాస్పిటల్ కి తీసుకురాగా, డాక్టరు గైనాకలాజిస్ట్ అనూష రెడ్డి లేకపోవడంతో ఆమె సిబ్బందికి, ఫోన్ చేసి, ఫోన్ ద్వారా వైద్యం అందించడం జరిగిందన్నారు. హాస్పిటల్ తీసు కొచ్చిన నాలుగైదు గంటల వరకు డాక్టర్ అందు బాటులో లేకపోవడంతో సరైన వైద్యం అందక గర్భంలోని ఇద్దరు పిల్లలు మరణించారని గర్భిణీ భర్త వెంకటేష్ తెలిపారు. ఇదే రోజు ఉదయం 11 గంటలకు వచ్చిన డాక్టర్ జరిగిన ప్రమాద గురించి తెలుసుకున్న తర్వాత, పేషెంట్ తరపు బంధువులు ఆమెను అడగగా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ జరిగిపోయిన దాన్నికి మనమేం చేయలేదని నిర్లక్ష్యంగా మాట్లాడడం జరిగిందన్నారు. పైగా మిగిలిన హాస్పిటల్ బిల్లులు క్లియర్ చేయవలసిం దిగా డిమాండ్ చేశారని అన్నారు. విజయలక్ష్మి హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని బంధువులు ఆరోపిస్తున్నారు. ఇదే హాస్పిటల్లో గతంలో ఒక దారుణం చోటుచే సుకుంది. కుటుంబ నియంత్రణ కోసం వచ్చిన మహిళకు ఆపరేషన్ చేసిన డాక్టర్ అనుష రెడ్డి. సదరు మహిళకు ఆపరేషన్ ఫెయిల్ కావడంతో, తిరిగి మళ్లీ గర్భం దాల్చడంతో అబార్షన్ చేసి, మళ్లీ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసిన డాక్టర్.

# రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దు..

## చివరి గింజ వరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం.. నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** రైతులెవరు అధైర్యప డవద్దని చివరి గింజ వరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని మధ్య దళారులను నమ్మి రైతులు మోసపోవ ద్దని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలోని ముద్విన్, కడ్తాల గ్రామాల్లో వరి కొనుగోలు కౌంటర్లను ఎంపీ మల్లు రవి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీతా నరసింహ, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, పిఎసిఎస్ పాల కవర్గంతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కౌంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రైతులకు ప్రతిరోజు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని రైతులెవరు ఆందోళన చెందవద్దని అన్నారు. రైతన్నలకు మద్దతు ధర ఇచ్చేం దుకే సింగల్ విండోల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఆమనగల్ ప్రాథ మిక సహకార సంఘం ఆధ్వర్యంలో కడ్తాల్ మండ లంలోని ముద్విన్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ధాన్యం తూకం వేసిన అనంతరం డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని తెలిపారు. రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారు లకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని అమ్ముకో వాలని కోరారు. పకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటామని.. ప్రతిపక్ష పార్టీలు చేస్తు న్న అబద్ధపు మాటలను రైతులు నమ్మవద్దని మల్లు రవి సూచించారు. వరి ధాన్యం క్వింటాలుకు మద్దతు ధర రూ, 2320, గా ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. సన్న రకం వరి దాన్యం క్వింటాలుకు రైతులకు ప్రోత్సాహకంగా రూ. 500 బోనస్ ఇవ్వనుం దని ఇప్పటికీ రైతుల ఖాతాలో బోనస్ జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు మద్దతు ధర కల్పనకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని రైతులు దర్జాగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్లి అమ్ముకోవచ్చని సూచించారు. డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ ధాన్యం కొనుగో లుకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుం డా సింగల్ విండోల ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి తక్షణం మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైతులను మోసగిస్తే ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవని వెంకటేష్ గుప్తా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్లు జోగు వీరయ్య, బెల్లి వెంకటయ్య, చేగురు వెంకటయ్య, శ్రీ పాల్, సేవ్య నాయక్, ధో ల్యా నాయక్, వెంకటరెడ్డి, అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు నరేష్, మాజీ మెంబర్ లాయక్ అలీ, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్య క్షుడు పరమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిచ్చ నాయక్, మాజీ ప్రజాప్రతినిధులు గోపాల్, రమేష్, చంద్రమౌళి, రామకృష్ణ, శంకర్, యాదయ్య, లోక్య నాయక్, శ్రీను, జంగయ్య, బిఖ్య నాయక్, చందోజి, హనుమా నాయక్, రమణ, సోషల్ మీడియా కన్వీన ర్ కంబలపల్లి అంజి, సురేష్, కంబాలపల్లి శ్రీకాంత్, బి ఆర్ ఎస్ యూత్ వింగ్ పట్టణ అధ్యక్షుడు ఇర్షాద్, ఆమనగల్ సింగల్ విండో సీఈఓ దేవేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



### నగరపాలక సంస్థ ద్వారా నిర్వహించే ఉచిత వేసవి క్రీడా శిక్షణ తరగతులను

# విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

## కమీషనర్ చాహత్ బాజ్ పాయ్..



**కరీంనగర్, మహా:** నగరపాలక సంస్థ ద్వారా 12 వ తేదీ నుండి నిర్వహించే ఉచిత వేసవి క్రీడా శిక్షణ తరగ తులను విద్యార్థిన విద్యార్థులు సద్వినియోగం చేస్కోవా లని కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ పిలుపు నిచ్చారు. కరీంనగర్ నగరపాలక సంస్థ లో సోమవారం రోజు పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ...నగరంలో క్రీ డాకారులను ప్రోత్సహించాలనే గొప్ప ఉద్దేశంతో ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్, క్రీడా శాక సహకారంతో ఉచిత వేసవి క్రీడా శిక్షణ తరగతులను ప్రారంభం చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని క్రీడల్లో సాధన చేసి... మంచి మెలకువలు నేర్చుకోవాలన్నారు. నగరపాలక సంస్థ ఏర్పాటు చేస్తున్న ఉచిత వేసవి క్రీడా శిక్షణ లో పాల్గొని ఉత్తమ క్రీడాకారులుగా ఎదిగి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటిల్లో జిల్లా జట్టుకు, రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించాలని పిలుపు నిచ్చారు. జిల్లా కలెక్టర్, చైర్మన్ ఆదేశాల మేరకు విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు క్రీడా రంగంలో ప్రధాన పాత్ర పోషించే... ముఖ్యమైన 16 క్రీడా అంశాలను ఎంపిక చేశామని తెలిపారు. ఆర్చరీ, అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, క్రికెట్, చెస్, ఫుట్ బాల్, హ్యాండ్ బాల్, హాకీ, జూడో, ఖోఖో, కబడ్డీ, కరాటే, సాఫ్ట్ బాల్, వాలీ బాల్, యోగా, రెజ్లింగ్ క్రీడల్లో అంబేద్కర స్టేడియం వేదికగా కోచ్ ల ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సంబంధిత క్రీడాంశాల్లో 6 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు వయస్సు గల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. ఈ నెల తేదీ 2052025 నుండి తేదీ 952025 వరకు సాయంత్రం 5 లలోపు మీకు ఆసక్తి కలిగిన క్రీడల్లో ఫొటో, ఆధార్ కార్డు జిరాక్స్ స్థానిక అంభేద్కర్ స్టేడియంలో దరఖాస్తు చేస్కోవాలని పిలుపు నిచ్చారు. విద్యార్థుల తల్లిదండ్రు లు వారిని ప్రోత్సహించి... క్రీడల్లో పాల్గొనేలా చూడా లన్నారు. మానసిక శారీరక ధారుడ్యం పెంచే క్రీడల్లో మీ పిల్లలకు చక్కటి క్రీడా నైపుణ్యం మరియు మెలకువ లను నేర్పించాలని పిలుపు నిచ్చారు. అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు ఉచిత వేసవి క్రీడా శిక్షణ తరగ తుల్లో పాల్గొని... విజయవంతం చేయాలన్నారు. ప్రతి రోజు ఉదయం 6 గంటలకే అంబేద్కర్ స్టేడియంలో కోచ్ ల ద్వారా శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ అనంతర పప్రతి రోజు విద్యార్థులకు పౌష్టికాహారంగా పాలు, గుడ్డు, అరటి పండ్లు కూడ అందించడం జరుగుతుందని తెలిపారు. వేసవి క్రీడా శిక్షణ తరగతులను ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేస్కోవాలని పిలుపు నిచ్చారు.



# భూ భారతి రెవెన్యు సదస్సు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

## పాల్గొన్న ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

### పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపికైన వర్ధన్నపేట

**వరంగల్ మహా;** భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా వరంగల్ జిల్లాలోని వర్ధ న్నపేట మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసి, సోమవారం మండలంలోని బండవుతాపూర్, కొత్త పల్లి గ్రామాల్లో జరిగిన రెవిన్యూ సదస్సులో వర్ధన్న పేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు తో కలసి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద భూ భారతి రెవెన్యు సదస్సులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాల ను పరిశీలించి, రైతులు సమర్పించినప్పటి నుండి దరఖాస్తులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ విజయలక్ష్మి,రెవిన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారుల నుండి స్మశాన వాటిక, పార్కు స్థలాలను కాపాడండి

## బల్దియా కమిషనర్ కు వినతి పత్రం



**వరంగల్ మహా;** గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని స్మశాన వాటికల స్థలాలు, ఆయా డివిజన్లలో లేఅవుట్ల ద్వారా ఏర్పడిన పార్కు స్థలాలను కొంతమంది కబ్జా దారులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరి ప్రభుత్వ స్థలాలతో పాటు స్మశాన వాటిక పార్కు స్థలా లను దర్జాగా కబ్జాలు చేస్తున్నారు. గతంలో 13 డివిజన్ లోని పార్కు స్థలం అలాగే ఇటీవల 22వ డివిజన్లోని పార్కు స్థలాన్ని కొంతమంది పెద్ద మనుషులు కబ్జా చేయడానికి ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఇలా గ్రేటర్ వరంగల్ నగరంలోని అనేక డివిజన్ల పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాలు, స్మశాన వాటిక పార్కు స్థలాల ను సైతం కబ్జాదారులు వదిలిపెట్టడం లేదు.

### ఇదే కోవలో ఇప్పుడు...

18వ డివిజన్ క్రిస్టియన్ కాలనీ, శాలిని నగర్ లో హిందూ, క్రిస్టియన్ స్మశాన వాటిక పార్కులను కొందరు దురాక్రమణ దారులు కబ్జాలకు పాల్పడుతు న్నారని వరంగల్ మున్సిపల్ కమిషనర్ కు వరంగల్ జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్ అధ్యక్షతన జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజు నేతృత్వంలో బల్దియా లో నిర్వహించిన ప్రజా వాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ, క్రిస్టియన్ స్మశాన వాటిక పార్కులను కొందరు దురాక్రమణ దారులు కబ్జాలకు పాల్పడుతున్నారని క్రిస్టియన్ కాలనీ దేశ స్వాతంత్రం ముందు లే అవుట్ తో క్రమబద్ధీకరించిన కాలనీ అని ఓ ప్రణాళిక బద్ధంగా ఎంతో అభివృద్ధి చెందిన కాలనీగా పేరుపొందిందని ఇందులో పార్కులు అనేక నర్సరీ సెంటర్లు ఉన్నాయని, కానీ సిబ్బంది పర్యవేక్షణ లేని కారణంగా అవి కబ్జాకు గురవుతున్నాయని వెంటనే వాటిని పునరుద్ధరించాలని అంతేకాకుండా ఆ స్థలా లకు పక్కా హద్దులతో పాటు ప్రభుత్వ ఆమోదం బోర్డు లు ఏర్పాటు చేసి ఆ స్థలాల చుట్టూ ప్రహరి గోడలను నిర్మించాలని కోరుతూ బల్దియా కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు జన్ను ఆరోగ్యం , పోలేపాక జనా ర్ధన్, దామెర సదానందం, జిలకర వీరస్వామి, మైదం వీరస్వామి, జన్ను రవి, గొర్రె కోటి మైదాం సుదర్శన్, మేకల రాజు, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, ఎరుకల రఘునారెడ్డి ,గడల కుమార్, కుచన క్రాంతి, మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

### అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులను

# బహిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోండి

## కలెక్టర్ తో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ....సీఎం, గవర్నర్లకు పోస్ట్, మెయిల్ ద్వారా వినతి పత్రాల సమర్పణ..





**కరీంనగర్, మహా:** భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయలను బహిష్కరించేం దుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి సోమవారం రోజున జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతిప త్రం సమర్పించారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్ కు పోస్ట్ , మెయిల్ ద్వారా వినతి పత్రాన్ని పంపించారు. బిజెపి జిల్లా శాఖ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, సీఎం, గవర్న ర్ కి వినతి పత్రంలో విన్నవించిన ప్రధాన అంశాలు ఏమిటంటే... పాకిస్తాన్ మద్దతుతో ఆశ్రమం పొందిన ఉగ్రవాదులు 2025 ఏప్రిల్ 22న కాశ్మీర్లో ని పహల్గామ్ ప్రాంతంలో క్రూరమైన దాడికి పాల్ప డడంతో 26 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ఈ దారుణ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని, ఐఎస్ఐ, పాకిస్తాన్, ఇంటలిజెన్స్ ఏజెన్సీ, అక్కడి సైన్యం ఆదేశాల మేరకు ఈ క్రూరమైన దాడి ప్రణాళిక బద్ధంగా జరిగిందనే సమాచారాన్ని తెలియజేశారు. ఈ హేయమైన చర్యతో దేశ ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తం అవుతుం దని, ఈ సంఘటన నేపథ్యంలో పాకిస్తాన్ చర్యలకు వ్యతిరేకంగా అనేక దేశాలు భారత్ కు మద్దతుగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులపై మును పెన్నడు లేనివిధంగా కఠినమైన చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకొని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే సంస్థలు, దేశాల పై కఠిన వైఖరితో ఉన్నారని, ఆ దిశలో సంకల్పాన్ని నెరవేర్చేందుకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చారని పేర్కొన్నారు. ఈ విషాదకర ఘటన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సింధు నది జలాల ఒప్పందాన్ని రద్దు చేయడం, పాకిస్తాన్తో దౌత్య సంబంధాలను తగ్గించి పరిమితం చేయడం, పాకిస్తానీ పౌరులకు జారీ చేసిన వీసాలను రద్దు చేయడం, పరిమిత గడువులోగా వారిని దేశం నుండి బహిష్కరించడం వంటి అనేక చర్యలు తీసు కుందని వివరించారు. అలాగే ఏప్రిల్ 25వ తేదీన హోం మంత్రిత్వ శాఖ ఉత్తర్వుల ప్రకారం, ఫారిన్ యాక్ట్ నిబంధనల అధికారాలను ఉపయోగించి, పాకిస్తానీ దీర్ఘకాలిక పౌరులకు వీసా సేవలను నిలి పివేయాలని నిర్ణయించారని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని, గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న , వీసాలు సస్పెండ్ చేయబడిన పాకిస్తా నీ జాతీయులు అందరినీ వెంటనే గుర్తించాలని కోరారు. ఈ మొత్తం విషయం జాతీయ భద్రతకు సంబంధించిన అత్యంత కీలకమైన , తీవ్ర అంశ మైనందున అలాంటి వ్యక్తుల వివరాలను జాబితా చేసి వెంటనే వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గంగా డి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అనంతరం గంగాడి కృ ష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ గతంలో జిల్లాలో ఉగ్రవాదుల కదలికల విషయాన్ని , జరిపిన పలు దాడుల అంశాలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసి ప్రస్తావించారు. జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులను ఆ దేశానికి వెళ్లాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో అలాంటి వారందరినీ గుర్తించి , తక్షణం చర్యలు తీసుకోవాల ని కలెక్టర్ ను కోరినట్టు చెప్పారు. ఇట్టి ప్రోగ్రాంలో మాజీ మేయర్ సునీల్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి , మాజీ ఎంపీపీ వాసాల రమేష్, పార్లమెంట్ కన్వీనర్ బోయి న్పల్లి ప్రవీణ్ రావ్, కటకం లోకేష్, వైద రామానుజం, బండ రమణారెడ్డి, లెక్కల వేణుగోపాల్, దండు కొ మురయ్య, నాంపల్లి శ్రీనివాస్, సొల్లు అజయ్ వర్మ, ప్రవీణ్ , లడ్డు ముందడ, చిట్టిబాబు, పొన్నాల రాము, దేవి శెట్టి నవీన్, శ్రీకాంత్ లతోపాటు మహిళా నా యకురాలు మామిడి చైతన్య, బండారి గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర

## మహనీయుల అడుగుజాడలలో మనందరం

## రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత




**వరంగల్ మహా;** మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఆదేశాల మేరకు వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 12, 13, 22 డివిజన్ల కార్పొరేటర్లు కావటి కవిత, సురేష్ జోషి, బస్వ రాజు కుమారస్వామి నేతృత్వంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా జాతిపిత మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్క ర్, ఫోటోలు చేత పట్టుకొని దేశాయ్ పేట బొడ్రాయి నుండి పోచమ్మ మైదాన్ వరకు పాదయాత్ర నిర్వ హించి భారత రాజ్యాంగ పరిరక్షణకై అందరం కట్టు బడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ యువ నేత గోపాల నవీన్ రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని పరిరక్షించే బాధ్యత మనందరిపై ఉందని, ప్రతి ఒక్కరూ ఆ మహనీయుల అడుగుజాడలో నడవాలని భారత రాజ్యాంగాన్ని కా పాడుకోవాలని, రాజ్యాంగ పరిరక్షణ హక్కు మన అందరిదని ప్రజలకు, యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, టి పి సి సి కార్యదర్శి మీసాల ప్రకాష్, మడిపల్లి కృష్ణ, కొత్తప ల్లి శ్రీనివాస్, కంకాల సదానందం, జారతి రమేష్, సయ్యద్ వసీం, కురిమల్ల సంపత్ కుమార్, కత్తెర శాల వేణుగోపాల్, తోట వేణు, మబ్బు ప్రవీణ్, కరుణాకర్, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి..

**సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్..**



**కేసముద్రం,మహా;** కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్ అన్నారు.మున్సిపల్ కార్మికుల అధ్యక్షుడు జాటోత్ మంగిలాల్ ఆధ్వర్యంలో సిఐటియు అనుబంధ కార్మికులతో కలిసి కేసముద్రం మున్సిపల్ కార్యాలయ అధికారి ప్రభాకర్ కు సమ్మె నోటీస్ అందజేశారు.జయరాజ్ మాట్లాడుతూ..శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.నాలుగు లేబర్ కోడులు అమలు జరిగితే కార్మిక సంఘాల హక్కులు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని,ఉద్యోగ భద్రత,ఉపాధి కోల్పోతారని కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందని అన్నారు. కార్మిక హక్కుల రక్షణకై ఈనెల 20వ తారీకున జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఇకనైనా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిర్రు కనక లక్ష్మీ,ఎండి అక్బర్, కొమురయ్య,శ్రావణ్,సునీత,వీరన్న,స్వామి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా కులగణన హర్షణీయం

- బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్
- కుల గణనపై ముసలి కన్నీరు కార్చే కాంగ్రెస్ కు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం చెంపపెట్టు
- పలు కుల సంఘాలు, విద్యావంతులు



**వరంగల్ మహా;** భారతదేశానికి స్వతంత్రం వచ్చి 77ఏళ్ళు గడుస్తున్న ఇప్పటివరకు కులగణన విషయంలో ఏడు పర్యాయాలు జనాభా లెక్కల సేకరణ చేస్తే ఒక్కసారి కూడా కులగణన చేపట్టకపోవడం, ఇటీవల బీజేపీ ప్రభుత్వం ప్రధానమంత్రి మోదీ నేతృతత్వంలో కేబినెట్ భేటీలో సంచలన నిర్ణయం తీసుకోవడంతో వరంగల్ జిల్లాలో మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులుఊ కటకం పెంటయ్య, జిల్లా పెరిక కుల సంఘ అధ్యక్షులు డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్, పద్మశాలి జిల్లా అధ్యక్షులు డాక్టర్ లయన్ ఆడేపు రవీందర్, బీసీ రాష్ట్ర జాక్ చైర్మన్ తిరునాహారి శేషు, పలు కుల సంఘ పెద్దలు, మేధావివంతులు, విద్యావంతులు కులగణన ని స్వాగతించడం పై బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**

1951 నుండి ఇప్పటివరకు కులగణన చేపట్టకపోవడం వలన దేశంలో మెజార్టీ ప్రజలైన బలహీన వర్గాలకు అన్యాయం జరిగిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కులగణన వలన దేశంలో వివిధ కులాల ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉద్యోగాలలో వెనుకబాటుతనాన్ని వారి స్థాయిలను తెలుసుకోవడం ద్వారా ప్రభుత్వం తన విధానాల రూపకల్పన రిజర్వేషన్లను మరింత హేతుబద్ధంగా అమలు చేయడం బడ్జెట్ కేటాయింపులు, సంక్షేమ పథకాలను రూపొందించుకునే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల ఓబీసీ లకు గొప్ప గుర్తింపు రాజకీయ, సామాజిక విద్య, ఉద్యోగాల పరంగా ఓబీసీలకు అవకాశాలు మరింత పెరుగుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ మోడీకి కేంద్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అణగారిన వర్గాలకు అండగా ఉండే ఏకైక పార్టీ బిజెపి అనే విషయం కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో నిరూపితమైందన్నారు.

## పెద్దఅంబర్ పేట్ సబ్ రిజిస్ట్రార్ పై దాడి

**డబుల్ రిజిస్ట్రేషన్ చేశారని వివాదం**

**హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో పరస్పర ఫిర్యాదులు**



**ఎల్బీనగర్,మహా:** ప్లాటు రిజిస్ట్రేషన్ వ్యవహారంలో సబ్ రిజిస్ట్రార్ పై ఓ వ్యక్తి దాడికి పాల్పడిన ఘటన సోమవారం రంగారెడ్డి జిల్లా పెద్దఅంబర్ పేట్ లో జరిగింది.దాడి ఘటనపై సబ్ రిజిస్టర్ తో పాటు దాడి చేసిన వ్యక్తి ఇద్దరు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ రవీందర్ నాయక్ తన విధులు నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం పెద్ద అంబర్ పేట కు చెందిన పిల్లి శ్రీనివాస్ యాదవ్ అనే వ్యక్తి ఒక ప్లాట్ రిజిస్ట్రేషన్ విషయంపై మాట్లాడుతున్నాడు.తన ప్లాట్ ను తాను కొనుగోలు చేసిన తర్వాత ఇతరులకు ఎలా రిజిస్ట్రేషన్ చేశారని,వాటిని రద్దు చేయాలని సబ్ రిజిస్టర్ ను నిలదీశాడు.అన్ని పత్రాలను పరిశీలించి సబ్ రిజిస్ట్రార్ వివరిస్తుండగా.. శ్రీనివాస్ యాదవ్ సహనం కోల్పోయి సబ్ రిజిస్ట్రార్ రవీందర్ పై దాడి చేశాడు.దాడి ఘటనపై హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఇరువురు పరస్పరం ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ రవీందర్ మాట్లాడుతూ... శ్రీనివాస్ యాదవ్ ఒక ప్లాట్ రిజిస్ట్రేషన్ విషయంపై తనతో వాదిస్తూ దాడి చేశాడని తెలిపారు. 2012లో శ్రీనివాస్ యాదవ్ పెద్దఅంబర్ పేట్ పరిధిలో ఒక ప్లాట్ ను రిజిస్ట్రేషన్ చేయించుకోగా... అదే ప్లాట్ జనవరి 2025లో మరో వ్యక్తిపై రిజిస్ట్రేషన్ అయిందన్నారు.దీనిపై తాను విచారణ చేస్తానని చెప్పినా వినకుండా తన చాంబర్ లోకి వచ్చి శ్రీనివాస్ యాదవ్ దాడి చేశాడని తెలిపారు.1991లో ఇతరులకు ప్లాట్ విక్రయించిన వ్యక్తికి సంబంధించిన కుటుంబ సభ్యులు మరో సారి ఇతరులకు ప్లాట్ విక్రయించినట్లు వివరించారు. ఏదైనా భూ సమస్య ఉంటే ఉన్నఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం లేదా కోర్టుకు వెళ్లాలని, లేదా మరో సారి విచారించాలని సబ్ రిజిస్ట్రార్ కు వివరించి, సమస్యను పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు.విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ అధికారిపై దాడి చేయడం సరికాదన్నారు. తనపై దాడి చేసినవారిపై కేసు నమోదు చేసి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని హయత్ నగర్ పోలీసులను సబ్ రిజిస్ట్రార్ రవీందర్ కోరారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. సబ్ రిజిస్టర్ పై దాడి చేసిన వ్యక్తి మున్సిపాలిటీ లో బీజేపీ నాయకుడు.కాగా గత లోకల్ బాడీ ఎన్నికల్లో కౌన్సిలర్ గా కూడా పనిచేశాడు.

## డంపు యార్డ్ ను తక్షణం తొలగించడానికి చర్యలు చేపట్టండి

**జిల్లా కలెక్టర్ తో 9వ డివిజన్ కోతి రాంపూర్ ప్రజలు, వివిధ కాలనీవాసులు**



**కరీంనగర్, మహా:** కరీంనగర్లోని డంపు యార్డును తొలగించడానికి తక్షణం చర్యలు చేపట్టాలని కోరుతూ తొమ్మిదో డివిజన్ కోతి రాంపూర్ ప్రజలు సోమవారం రోజున ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా 9వ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీ ప్రజలు, స్థానిక నాయకులు జిల్లా కలెక్టర్ కి డంపు యార్డ్ వల్ల స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కరీంనగర్ పట్టణంలోని మొత్తం చెత్తను ఇక్కడికి పంపిస్తూ ఈ ప్రాంతాన్ని డంపింగ్ యార్డ్ కు కేంద్ర బిందువుగా మార్చారని తెలిపారు. పట్టణంలోని అనేక డివిజన్లో జిమ్, వాకింగ్ ట్రాక్స్, ఆహ్లాదకరమైన పార్క్ లు ఏర్పాటు చేస్తే ఇక్కడి 9వ డివిజన్ ప్రాంతాన్ని మాత్రం పట్టణంలోని చెత్త కేంద్రంగా, డంపింగ్ యార్డ్ గా మార్చారని పేర్కొన్నారు. పట్టణంలోని అనేక ప్రాంతాల ప్రజలు ఆహ్లాదకరమైన జీవనాన్ని కొనసాగిస్తే, తామంతా అనునిత్యం ఇబ్బంది పడుతూ, అనారోగ్యాల బారిన పడే పరిస్థితులు వచ్చాయన్నారు. డంపు యార్డ్ వల్ల రాంపూర్ ప్రజల జీవన పరిస్థితి దయనీయంగా మారిందని తెలిపారు. దట్టమైన పొగలు, చెత్తాచెదారం , వ్యర్థాలు, కుళ్ళిపోయిన పదార్థాల దుర్వాసనలతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు జీవించలేని పరిస్థితిలు వచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. 9వ డివిజన్ ప్రజలను పట్టిపీడిస్తున్న డంపు యాడు సమస్య పరిష్కారాన్ని సాధ్యమైనంత త్వరలో పరిష్కరించడానికి ప్రభుత్వం, జిల్లా అధికారులు , కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ సత్వరం చర్యలు చేపట్టాలని కోరారు. స్థానిక ప్రజల ప్రాణాలకు ముప్పుగా తయారై గుట్టలు గుట్టలుగా పేరుక పోయిన చెత్త ను తొలగించి, కోతి రాంపూర్ నుండి డంపింగ్ యార్డ్ ను తక్షణం తొలగించడానికి చర్యలు చేపట్టాలని కోరారు. లేకపోతే సమస్య పరిష్కారం కోసం డంప్ యార్డ్ బాధితుల సంఘం, కరీంనగర్ జేఏసీ పేరిట ఇకపై పోరాటాలను ఉదృతం చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు.

### పదవీ విరమణ చేపట్టి స్వస్థలానికి వచ్చిన దేశ సైనికుడు

## వకులభరణం శ్రీధర్ కి ఘన స్వాగతం...

**ఘనంగా సన్మానించిన శ్రీ వెంకటేశ్వర కాలనీవాసులు**



**కరీంనగర్, మహా:** తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీకి చెందిన వకులభరణం శ్రీధర్ భారత ఆర్మీలో 26 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో పనిచేసి పదవి విరమణ చేసి స్వస్థలానికి వచ్చిన నేపథ్యంలో కాలనీవాసులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర కాలనీ వాసులు ముందుగా టపాసులు పేల్చిశ్రీధర్ దంపతులకు ఘన స్వాగతం పలికి పుష్ప గుచ్చాలు అందించి , కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ దేశ సేవకు అంకితమై భారత సైన్యంలో 26 సంవత్సరాలుగా నాయక్, సుబేదార్ గా వివిధ రాష్ట్రాలలో జమ్మూ కాశ్మీర్, పంజాబ్, హర్యానా, ఈశాన రాష్ట్రాలతో విధులు నిర్వహించినట్లు తెలిపారు. దేశ రక్షణ కోసం ఇన్నేళ్లుగా వివిధ హోదాల్లో ఆయా ప్రాంతాల్లో పనిచేయడం అదృష్టంగా, గర్వంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. పదవీ విరమణ చేసిన, మాజీ ఆర్మీ సైనికుడిగా దేశ రక్షణ కోసం తన వంతు సేవ చేయడానికి ఎప్పుడు సిద్ధమేనని శ్రీధర్ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర కాలనీ ప్రజలు, మాజీ సైనికుడు శ్రీధర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలు





**రాజేంద్రనగర్, మహా :** రాజేంద్రనగర్ శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్ జన్మదినం సందర్భంగా బండ్లగూడ జాగిర్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకుల మధ్య సోమవారం కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆదిత్య మల్టీ స్పెషాలిటీ క్లినిక్ ఆధ్వర్యంలో మెగా బ్లేడ్ క్యాంపుతో పాటు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పేదలకు ఆహారం ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాలనీలో వాసులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రకాష్ గౌడ్ ఆశీస్సులతో అభివృద్ధి సాధించాం: మాజీ జెడ్పిటిసి నిరటి తన్విరాజ్ దంపతులు.**

రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదిన సందర్భంగా మాజీ జెడ్పిటిసి నిరటి తన్విరాజ్ దంపతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి శంషాబాద్ నుంచి ఎమ్మెల్యే నివాసానికి సోమవారం ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. అనంతరం శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అండదండలతో జడ్పిటిసిగా ఐదు సంవత్సరాలు శంషాబాద్ మండలంలో అన్ని గ్రామాలకు సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సదుపాయం కమ్యూనిటీ హాల్ లో అంగన్వాడి కేంద్రాలు, మహిళా గ్రూపులకు భవనాలను ఏర్పాటు చేశాం. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మహిళలను రాజకీయాల్లో ప్రోత్సహించి తన వంతు సహకారం అందిస్తూ శంషాబాద్ మండలంలో గ్రామాలను అభివృద్ధి వైపు నిలిపారని తెలిపారు.

కార్యక్రమంలో సీనియర్ నాయకులు దూడల వెంకటేష్, శ్రీనివాస్, శేఖర్ ముదిరాజ్, అమ్మపల్లి ఆలయ డైరెక్టర్లు నీరటి కృష్ణ ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, గుండాల విశ్వనాథం, పర్వతంవెంకటయ్య, ఎర్ర సిద్దులు, నీరటి మహేష్ ముదిరాజ్, జంగయ్య,పర్వతం బలవంత్, ప్రభు, రక్షిత్ గౌడ్, సంతోష్, కార్తీక్, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి కళ్యాణ బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మేయర్ దంపతులు



**వరంగల్ మహా;** శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం భద్రకాళి దేవస్థానం వరంగల్ యందు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భద్రకాళి అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక అభిషేకంలో నగర మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఆలయానికి చేరుకున్న మేయర్ దంపతులతో పాటు పద్మశాలి సంఘ సభ్యులకు అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శేషు భారతి, పద్మశాలి జిల్లా ప్రతినిధులు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్, కుసుమ సతీష్, సాంబారి సమ్మారావు, గోరంటల రాజు, పద్మశాలీలు, తదితరులు పాల్గొన్నారు.

## గర్భస్థ శిశువుల మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**బీఎస్పీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షులు వంగాల కృష్ణ ప్రసాద్**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ఇబ్రహీంపట్నంలో విజయలక్ష్మి హాస్పిటల్ లో జరిగినటువంటి సంఘటన ఎంతో బాధాకరం అని బీఎస్పీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షులు వంగాల కృష్ణ ప్రసాద్ అన్నారు. గర్భస్థ శిశువుల మృతికి కారణమైనటువంటి హాస్పిటల్ యాజమాన్యం పై చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. అలాగే ఇబ్రహీంపట్నంలో పుట్టగొడుగుల్లా వెలిసినటువంటి అనుమతులు లేని ప్రైవేట్ హాస్పిటల్స్, వ్యాపారమే పరమావధిగా పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని, వాటిని గుర్తించి అలాంటి హాస్పిటల్స్ పై కూడా కఠినమైనటువంటి చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావును కోరారు.


## రేషన్ కార్డు లేని నిరుపేదలకు అందని ప్రభుత్వ పథకాలు


**మండల బీజేపీ అధ్యక్షుడు రమేష్**



**కేసముద్రం,మహా:** రేషన్ కార్డు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఎంపికలో తీవ్ర అన్యాయం జరుగుతుందని మండల బిజెపి అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో రేషన్ కార్డ్,ఇతర కఠిన నిబంధనలను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వము వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని మండల బిజెపి శ్రేణులు స్థానిక తహసిల్దార్,ఎంపీడీవోలకు వినతి పత్రం అందజేశారు.రేషన్ కార్డు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తిస్తుందని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదని బిజెపి శ్రేణులు ధ్వజమెత్తారు.రేషన్ కార్డులు లేని నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందని ద్రాక్షపుల్లని వలె మారాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటాచారి,మండల ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వర చారి,బోనగిరి ఉపేందర్, మండల కోశాధికారి లంకలపల్లి శ్రీనివాస్,మండల ఓబిసి అధ్యక్షుడు మల్యాల రాములు,బూత్ అధ్యక్షుడు నాగయ్య,బచ్చు లక్ష్మీనారాయణ,సంపత్,సురేష్,సంపత్ రెడ్డి, వెంకటేష్,మధుకర్,వీరాచారి పాల్గొన్నారు.

## కన్హా శాంతి వనంలో బయో చార్కోల్ సెంటర్





**కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా :** సోమవారం నందిగామ మండలం చేగూర్ గ్రామం, కన్హా శాంతి వనంలోని రామచంద్ర మిషన్ సందర్శనకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ విచ్చేసిన సందర్భంగా ఎంపిలు కొండా విశ్వేశ్వరరెడ్డి,డి.కె.అరుణ,కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటి రెడ్డి వెంకట రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి స్వాగతం పలికారు. కన్హా శాంతి వనంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ బయో చార్కోల్ సెంటర్ ను ప్రారంభించారు. బయో చార్కోల్ పంటకు బలాన్ని చేకూర్చి అధిక దిగుబడిని ఇస్తుందని రామచంద్ర మిషన్ అధ్యక్షులు కమలేష్ పటేల్ (దాజీ) ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి వివరించారు. రైతులకు బయో చార్కోల్ ను తయారు చేసే విధానాన్ని ఇక్కడ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం నితిన్ గడ్కరీ కన్హా శాంతి వనంలో రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు.

## జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ సమావేశం

**కేసముద్రం,మహా :** ఏఐసీసీ పిలుపుమేరకు మండలంలోని అన్నారం,తాళ్ల పూస పెల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి,పిసిసి సభ్యుడు దస్రు నాయక్ మాట్లాడుతూ..మహాత్మా గాంధీ స్ఫూర్తితో అన్ని వర్గాల కుల, మతాలను గౌరవిస్తూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన ప్రజాస్వామ్య విలువలను,భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించే హక్కులను ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఆర్టిఏ అథారిటీ మెంబర్ రావుల మురళి,కదిర సురేందర్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలేపాక నాగరాజు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి, వేముల శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ జల్లే యాకంబ్రం పాల్గొన్నారు.

## బీరప్ప స్వామి కామారాతి దేవి ప్రాణప్రతిష్ట కల్యాణ మహోత్సవం

**హాజరైన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,**

**మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య,యాదవ్ జైపాల్ యాదవ్,ఎమ్మెల్సీ ఎగ్గే మాలేషం**

**ప్రత్యేకంగా ఆహ్వానించి సన్మానించిన మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ**



**షాద్ నగర్, మహా:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం లోని ఎస్బిపల్లి, శేరిగూడ, భద్రాయిపల్లి గ్రామం లో బీరప్ప స్వామి కామరాతి దేవి ప్రాణప్రతిష్ట కల్యాణ మహోత్సవం సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ ప్రత్యేక ఆహ్వాన మేరకు హాజరై బీరప్ప స్వామి కామరాతి దేవి ప్రాణప్రతిష్ట కల్యాణ మహోత్సవం కార్యక్రమంలో హాజరైన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,జైపాల్ యాదవ్,ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం,మాజీ జడ్పి చైర్మన్ అనితా రెడ్డి,కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ ముఖ్య అతిధులకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి,కొత్తూరు మున్సిపల్ చైర్మన్ బాతుక లావణ్య దేవేందర్,వైస్ చైర్మన్ డోలి రవీందర్,బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్స్, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటిసిలు బుచ్చిగూడ వెంకట్ రెడ్డి,జిల్లెల వెంకట్ రెడ్డి,మాదరం నర్సిములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు

**పలు అంశాలలో నెల రోజుల పాటు ఉచిత శిక్షణ**

**జిల్లాలో నాలుగు చోట్ల శిబిరాలు**

**ఆదిలాబాద్ క్యాంపును ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




**ఆదిలాబాద్ మహా :** వేసవి సెలవులలో పిల్లలకు ఆటవిడుపు కోసం జిల్లా పోలీస్ శాఖా ఓ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టింది.పిల్లలు సెలవులలో చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా ఉండడానికి, ప్రత్యేకంగా ఆదివాసీ పిల్లలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్న సదుద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆలోచన తో జిల్లాలో నాలుగు చోట్ల నెలరోజుల పాటు సమ్మర్ క్యాంపు నిర్వహించనున్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో గల శిబిరాన్ని ఎస్పీ ప్రారంభించారు. దీంతో పాటు ఇచ్చోడ పోలీస్ స్టేషన్, ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్, నార్నూర్ పోలీస్ స్టేషన్ లలో ఇవాళ ఉదయం 7గంటలకు ఏకకాలంలో ప్రారంభించారు.ఈ క్యాంపు లలో జిల్లా వ్యాప్తంగా దాదాపు 470 మంది విద్యార్థులు పాల్గొని వివిధ అంశాలలో శిక్షణను తీసుకోనున్నారు. విద్యార్థులకు ఒకే అంశంపై పదేపదే శిక్షణను అందించడం ద్వారా వారు ఆ కళలో నిష్ణాతులై ఉన్నత స్థానానికి ఎదుగుతారని ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా ఆటల వల్ల వారికి మానసిక శారీరక దృఢత్వం లభిస్తుందని అన్నారు. యోగ, కరాటే, కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, బాస్కెట్ బాల్ అంశాలలో కోచ్ లతో శిక్షణ అందించనున్నారు. ఇంకా ఈ క్యాంపులో విద్యార్థులకు పోలీస్ స్టేషన్ సందర్శన, నిర్వహణ, జైలు సందర్శన, పోలీస్ ఆధ్వర్యంలో ఉండే ఆయుధాల ఉపయోగం, వాటి పనితీరు జిల్లా పోలీసులు తీసుకున్న కఠోర శిక్షణ పై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి సురేందర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సీఐ సిహెచ్ కరుణాకర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, ఎన్ చంద్రశేఖర్, కరాటే మాస్టర్ ప్రవీణ్, యోగ మాస్టర్, పీఈటి సందీప్, రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో మాతృ వందనం



**కరీంనగర్, మహా:**మాధవ సేవాసమితి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో వేసవి సెలవుల్లో భాగంగా బాల సంస్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 5 సంవత్సరాలుగా ప్రతి ఏటా జరుగుతున్న మాతృ వందన సంస్కార కార్యక్రమంలో భాగంగా బాల బాలికలకు తల్లిదండ్రుల విశిష్టతను తెలియజేస్తూ , ప్రథమ దైవము తల్లిదండ్రులేనని , వారిని పూజించే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రోగ్రాం లో భాగంగా నిర్వాహకులు మధుసూదన్ రావు ఈ శిబిరంలో పాల్గొన్న పిల్లలకు యోగ, ధ్యానం, భజన, దేశభక్తి పాటలు, వేద గణితం లతోపాటు ఆకట్టుకునే , స్ఫూర్తినిచ్చే ఒక కథ అంశంతో , స్ఫూర్తినిచ్చే విషయాలను తెలిపారు. ప్రధాన వక్తగా హాజరైన సుధాకర్ తరిగిపోతున్న కుటుంబ విలువలు పెంపొందించుకోవడం యొక్క ఆవశ్యకత, భారత కుటుంబ వ్యవస్థ, మన ధర్మం పద్ధతుల పై పిల్లలకు అవగాహనను కల్పించే విషయాలను తెలియజేశారు. ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన మాధవ సేవా సమితి అధ్యక్షులు సిఏ నిరంజన్ చారి మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థ లో ముఖ్యంగా పిల్లలపై టీవీ సీరియల్, సెలబ్రిటీ షోలు వాటి దుష్ప్రభావాలు గురించి మాట్లాడారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తల్లిదండ్రులు మాట్లాడుతూ ధార్మికత, పెద్దల పట్ల గౌరవం, దేశభక్తి, మంచి క్రమశిక్షణ వంటి మార్పులు తమ పిల్లల కు ఎంతో దోహదం చేస్తాయన్నారు.ఇట్టి కార్యక్రమంలో నగర కార్యవాహ చామా మహేశ్వర్ , తదితరులు పాల్గొన్నారు.




## మార్కెట్ సమయాలపై ఆర్‌బీఐ సూచనలు

**ముంబై:** ఫారెక్స్ ఎక్స్ఛేంజ్ మార్కెట్లకు ప్రస్తుత ట్రేడింగ్ వేళలనే కొనసాగించాలని రిజర్వ్ బ్యాంక్ కమిటీ సిఫార్సు చేసింది. కాల్ మనీ మార్కెట్ టైమింగ్స్‌ను మాత్రం రాత్రి 7 గం.ల వరకు పొడిగించాలని సూచించింది. ప్రస్తుతం కరెన్సీ మార్కెట్ల ట్రేడింగ్ వేళలు ఉదయం 9 గం.ల నుంచి సాయంత్రం 3.30 గం.ల వరకు ఉంటున్నాయి. అయితే, ఆన్‌షోర్ మార్కెట్ వేళల తర్వాత నాన్ రెసిడెంట్లు ప్రభుత్వ సెక్యూరిటీల్లో లావాదేవీలు నిర్వహించేందుకు సాయంత్రం 5 గం.ల నుంచి రాత్రి 11.30 గం.ల వరకు ట్రేడింగ్ వేళలు ఉంటున్నాయి. మరోవైపు, కాల్ మనీ మార్కెట్ వేళలు ఉదయం 9 గం.ల నుంచి సాయంత్రం 5 గం.ల వరకు, రెపో మార్కెట్ టైమింగ్స్ ఉదయం 9 గం.ల నుంచి మధ్యాహ్నం 2.30 గం.ల వరకు ఉంటున్నాయి.

## పతనంవైపు యూఎస్ డాలర్!..


### బఫెట్ కీలక వ్యాఖ్యలు

దిగ్గజ ఇన్వెస్టర్ & బెర్క్‌షైర్ హాత్వే చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (CEO) వారెన్ బఫెట్.. ఇటీవల తన వాటాదారుల ప్రసంగంలో కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా ఆర్థిక లోటుకు సంబంధించిన విషయాలను హైలెట్ చేస్తూ.. పెట్టుబడిదారులు కేవలం యూఎస్ డాలర్ మీద మాత్రమే కాకుండా, ఇతర కరెన్సీలలో కూడా పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నట్లు పేర్కొన్నారు. అమెరికాలో ఆర్థిక లోటు సమస్య ఎప్పటి నుంచో పరిష్కారం లేకుండా ఉంది. ఈ పరిస్థితి ఇంకా ఎన్ని సంవత్సరాలు కొనసాగుతుందో నిర్ణయించలేకపోతున్నామని బఫెట్ అన్నారు. మనం చాలా కాలంగా భరించలేని ఆర్థిక లోటుతో పనిచేస్తున్నాము. ఇది ప్రస్తుతం నియంత్రించలేని స్థాయికి చేరిందని వెల్లడించారు. యూఎస్ డాలర్ పతనావస్థలో ఉంది. ఒక దేశంగా మనకు ఎప్పుడూ చాలా సమస్యలు ఉంటాయి. కానీ ఇది మాత్రం మనమే తెచ్చుకున్న సమస్య. అమెరికా ఆర్థిక విధానాలు, వాణిజ్య విధానం వంటివన్నీ డాలర్ మీద ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయని బఫెట్ వివరించారు.



**సీఈఓగా వారెన్ బఫెట్ పదవీ విరమణ**

శనివారం (2025 మే 3) జరిగిన బెర్క్‌షైర్ హాత్వే వార్షిక సమావేశంలో.. దిగ్గజ ఇన్వెస్టర్ 'వారెన్ బఫెట్' ఊహించని ప్రకటన చేశారు. తాను 2025 చివరి నాటికి కంపెనీ సీఈఓ పదవి నుంచి వైదొలగనున్నట్లు, తరువాత 'హువర్డ్ బఫెట్' కంపెనీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపడతారని పేర్కొన్నారు. గ్రెగ్ అబెల్ సంస్థ సీఈఓగా ఉంటారని అన్నారు.




## యూపీఐలో కీలక మార్పులు

### జూన్ 16 నుంచే అమలు

నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (NPCI).. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (UPI)లో కీలక మార్పులు చేయనున్నట్లు వెల్లడించింది. యూజర్ల అనుభవాన్ని మెరుగుపరచడానికి ఈ అప్డేట్ చేయనున్నట్లు, ఇది 2025 జూన్ 16 నుంచి అమల్లోకి రానున్నట్లు ప్రకటించింది. యూపీఐ వినియోగదారులు.. లావాదేవీలు చేయడానికి కనీసం 30 సెకన్ల సమయం కేటాయించాల్సి ఉంది. ఈ సమయాన్ని తగ్గించడానికి NPCI చర్యలు తీసుకుంటోంది. ఇది అమలులోకి వచ్చిన తరువాత.. ట్రాన్సక్షన్స్ మరింత సులభతరం అవుతుంది. లావాదేవీలు, డెబిట్, క్రెడిట్ సేవల కోసం యూజర్ ఇప్పుడు 30 సెకన్ల సమయం వెచ్చించాల్సి ఉంది. దీనిని 15 సెకన్లకు పరిమితం చేయనుంది. లావాదేవీ స్థితిని తనిఖీ చేసే సమయాన్ని 30 సెకన్ల నుంచి 10 సెకన్లకు పరిమితం చేయనుంది. లావాదేవీలు చేయడానికి సంబంధించిన టైమ్ తగ్గితే.. యూజర్ల సమయం కూడా ఆదా అవుతుంది.

## ఎయిర్‌టెల్, టాటా చర్చలకు చెక్




**న్యూఢిల్లీ:** మొబైల్ టెలికం దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్, ప్రయివేట్ రంగ దిగ్గజం టాటా గ్రూప్ మధ్య డైరెక్ట్ టు హోమ్(డీటీహెచ్) బిజినెస్ విలీనానికి చెక్ పడింది. విలీన చర్చలను విరమించుకున్నట్లు ఎయిర్‌టెల్ తాజాగా వెల్లడించింది. చర్చలలో రెండువైపులా సంతృప్తికర ఫలితాలను సాధించకపోవడంతో వెనక్కి తగ్గినట్లు తెలిపింది. డీటీహెచ్ బిజినెస్‌ల విలీనానికి టాటా గ్రూప్ డీటీహెచ్ విభాగం టాటా ప్లేతో అనుబంధ సంస్థ భారతీ టెలిమీడియా చర్చిస్తున్నట్లు 2025 ఫిబ్రవరి 26న ఎయిర్‌టెల్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ అంశంలో రెండు సంస్థలూ సరైన పరిష్కారాన్ని సాధించలేకపోవడంతో చర్చలు విరమించుకున్నట్లు వివరించింది.



## లాభాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు

సోమవారం ఉదయం లాభాల్లో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు, ట్రేడింగ్ క్లోజ్ అయ్యే సమయానికి లాభాల్లోనే ముగిశాయి. సెన్సెక్స్ 294.85 పాయింట్లు లేదా 0.37 శాతం లాభంతో.. 80,796.84 వద్ద, నిఫ్టీ 114.45 పాయింట్లు లేదా 0.47 శాతం లాభంతో 24,461.15 వద్ద నిలిచింది. టాప్ గెయినర్స్ జాబితాలో అషిమా, యూనివర్సల్ కేబుల్స్, నెట్‌వెబ్ టెక్నాలజీస్ ఇండియా, పరాగ్ మిల్క్ ఫుడ్స్, ఆర్ఆర్ కాబెల్ వంటి కంపెనీలు చేరగా.. జీటెక్ జైన్‌ఎక్స్ ఎడ్యుకేషన్, కేసాల్వ్స్ ఇండియా, లోటస్ ఐ కేర్ హాస్పిటల్, వీమార్ట్ రిటైల్, సిల్వర్ టచ్ టెక్నాలజీస్ వంటి కంపెనీలు నష్టాల జాబితాలో చేరాయి.

## 30 మందికి మాత్రమే ఈ కారు ధర ఎంతో తెలుసా?

అమెరికన్ కార్ల తయారీ సంస్థ 'జీప్'.. ఇండియన్ మార్కెట్లో రాంగ్లర్ కొత్త లిమిటెడ్ ఎడిషన్ వేరియంట్ విల్లీస్ '41 స్పెషల్ ఎడిషన్' లాంచ్ చేసింది. దీని ధర రూ. 73.24 లక్షలు (ఎక్స్ షోరూమ్, ఇండియా). ఈ కొత్త ఎడిషన్ భారత సైన్యానికి గుర్తుగా స్పెషల్ కలర్ పొందింది. కంపెనీ లాంచ్ చేసిన ఈ స్పెషల్ ఎడిషన్ కేవలం 30 యూనిట్లకు మాత్రమే పరిమితం. అంటే ఈ కారును 30 మంది కస్టమర్లు మాత్రమే కొనుకోలు చేయగలరు. జీప్ రాంగ్లర్ టాప్ స్పెక్ రూబికాన్ వేరియంట్ ఆధారంగా నిర్మితమైన ఈ కారు.. 1941 అనే డెకాల్ హుడ్‌పై ఉండటం చూడవచ్చు. ఈ కారు ఆఫ్ రోడింగ్ చేయడానికి కూడా ఉపయోగకరంగా ఉంటుంది. కొత్త స్పెషల్ ఎడిషన్ రాంగ్లర్‌లో పవర్డ్ సైడ్ స్టెప్, కొత్త ఇంటీరియర్ గ్రాబ్ హ్యాండిల్స్, వెదర్ ఫ్లోర్ మ్యాట్‌లు, ఫ్రంట్ అండ్ రియర్ డాష్‌క్యామ్‌లు





కూడా ఉన్నాయి. డిజైన్ కొంత కొత్తగా అనిపించినప్పటికీ.. అదే ఇంజిన్ పొందుతుంది. కాబట్టి అదే 2.0 లీటర్ ఫోర్ సిలిండర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ 270 హార్స్ పవర్, 400 న్యూటన్ మీటర్ టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. ఇంజిన్ 8స్పీడ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ఆప్షన్ పొందుతుంది.

# దేశం-విదేశం
NATIONAL-INTERNATIONAL




## అప్పు ఇవ్వొద్దు.. పాక్‌పై భారత్ ఫైనాన్షియల్ స్ట్రైక్..

**ఢిల్లీ :** పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌పై భారత్ ఫైనాన్షియల్ స్ట్రైక్ చేస్తోంది భారత్. ఇప్పటికే ఐఎంఎఫ్ తలుపు తట్టిన ప్రధాని మోదీ సర్కార్ తాజాగా, ఇటలీలో ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ (adb)ను సంప్రదించింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్‌కు రుణాలు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేసింది. ఏడీబీ వార్షిక సమావేశం కోసం ఇటలీకి వెళ్లిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంక్ చీఫ్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. పాకిస్తాన్‌కు ఇస్తున్న ఏడీబీ రుణాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆదేశానికి అప్పిస్తే.. ఆ సొమ్ము మొత్తం ఉగ్ర సంస్థల ఖాతాల్లోకి వెళుతోందని వివరించారు. ఏడీబీ చీఫ్‌తో పాటు, ఇటలీ ఆర్థిక మంత్రి జియాన్‌కార్లో గియోర్గెట్టితో కూడా ప్రత్యేక సమావేశమయ్యారు. పాకిస్తాన్‌కు ఇచ్చే నిధుల విషయంలో పునరాలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాగా, మే 4 నుండి 7 వరకు జరగనున్న ఆసియా అభివృద్ధి బ్యాంకు (ADB) గవర్నర్ల బోర్డు 58వ వార్షిక సమావేశంలో సీతారామన్ ఇటాలి మిలాన్‌లో పర్యటిస్తున్నారు. గవర్నర్ల బోర్డు వార్షిక సమావేశానికి నిర్మలా సీతారామన్ భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్నారు



## రక్షణశాఖ డేటాను పాక్ హ్యాక్ చేసిందా?

**న్యూఢిల్లీ:** పాకిస్తాన్ సైబర్ నేరగాళ్లు మరోసారి భారత్ ను టార్గెట్ చేస్తూ హ్యాకింగ్ ప్రయత్నాలు మొదలుపెట్టారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్తాన్ ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్న తరుణంలో పాక్ హ్యాకర్లు ఒక ప్రకటన చేశారు. తాము భారత రక్షణశాఖ సైట్లను లక్ష్యంగా చేసుకుని డేటాను హ్యాక్ చేసినట్లు స్పష్టం చేశారు.మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్, మనోహర్ పారికర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిఫెన్స్ స్టడీస్ అండ్ అనాలిసిస్‌కు చెందిన సున్నితమైన డేటాను అపహరించినట్లు పాకిస్తాన్ సైబర్స్ ఫోర్స్ అనే హ్యాండిల్ పోస్ట్ చేసినట్లు జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. సైబర్ దాడుల ద్వారా భద్రతా సిబ్బంది లాగిన్ పాస్‌వర్డ్ వంటి సున్నితమైన సమాచారాన్ని హ్యాకర్లు రాబట్టేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. కొన్ని రోజులుగా పాకిస్తాన్ నుంచి హ్యాకింగ్ ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ దాడులను గుర్తించడానికి సైబర్ సెక్యూరిటీ నిపుణులు అప్రమత్తంగా ఉంటున్నారు. , ఇలాంటి దాడులను నివారించడానికి మరిన్ని భద్రతా చర్యలను పెంచుతున్నామని చెప్పారు. అయితే తమ వెబ్ సైట్ లో డేటాను పాక్ హ్యాక్ చేసినట్లు వార్తలను నోహర్ పారికర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిఫెన్స్ స్టడీస్ అండ్ అనాలిసిస్ ఖండించింది. అందులో వాస్తవం లేదని పేర్కొంది.

## ఎవరీ బీజేపీ లీడర్?..భద్రతా దళాలతో మంచులో రన్నింగ్

**న్యూఢిల్లీ:** పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్న వేళ.. ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. బీజేపీకి చెందిన సీనియర్ నాయకుడు భద్రతా సిబ్బందితో మంచులో పరుగెడుతూ దాని వెనుక బ్యాక్ గ్రౌండ్‌లో ఓ బాలీవుడ్ సాంగ్ ప్లే అవుతున్న వీడియో ఇప్పుడు విశేషంగా వార్తల్లో నిలిచింది.

**ఎవరీ బీజేపీ లీడర్?**

రవీందర్ రైనా.. బీజేపీలో సీనియర్ నాయకుడు. జమ్మూ కశ్మీర్ బీజేపీ మాజీ చీఫ్, మాజీ ఎమ్మెల్యే ఈయన. అయితే ఎప్పుడు వార్తల్లో పెద్దగా కనిపించని రవీందర్ రైనా.. ఒక్కసారిగా హాట్ టాపిక్ గా నిలిచారు. ఒక బృదం భద్రతా బలగాల్ని వెంట బెట్టుకుని ఆయన కూడా మంచులో పరుగెడుతూ కనిపించారు. దీనికి సంబంధించిన షార్ట్ వీడియోను ఆదివారం సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా, ఇప్పుడు అది వైరల్ గా మారింది.



**మండిపడ్డ కాంగ్రెస్**

దీనిపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. భద్రతా బలగాల్ని ఈ తరహాలో ఉపయోగించుకుంటారా అంటూ మండిపడింది. ఈ వీడియోపై సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు సుప్రియా శ్రినాతే ధ్వజమెత్తారు. పహల్గామ్ దాడి తర్వాత దేశం అంతా తీవ్ర శోకంలో ఉంటే ఇలా చేయడం సమంజసం కాదంటూ విమర్శించారు. పహల్గామ్ ఉగ్రదాడిలో కొంతమంది తన కుమారుల్ని కోల్పోగా, మరికొంతమంది తల్లిదండ్రుల్ని, పలువురు భర్తల్ని కోల్పోయారు. మరి ఈయన అయితే మంచి రిథమ్ లో ఉన్నారు. రీల్స్ షూటింగ్ చేసుకుంటున్నారు. భద్రతా సిబ్బందిని దుర్వినియోగం చేస్తున్నారు. ఇది నిజంగా సిగ్గు పడాల్సిన చర్య' అంటూ మండిపడ్డారు.



## అన్నీ తప్పుడు కేసులే..

### ఈడీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

**ఢిల్లీ:** ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆధారాలు లేకుండానే ఆరోపణలు చేస్తున్నారు. ఆధారాలు లేకుండా ఈడీ అధికారులు.. అరెస్ట్ చేస్తున్నారని వ్యాఖ్యలు చేసింది. తప్పుడు కేసులు పెడుతోందని ఘాటుగా స్పందించింది. దేశంలో ఈడీ కేసుల్లో అరెస్టులపై జస్టిస్ అభయ్ ఎస్ ఓకా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేశారు. తాజాగా ధర్మాసనం స్పందిస్తూ..'ఆధారాలు లేకుండా ఈడీ అరెస్టులు చేస్తోంది. ఈడీకి ఇదొక అలవాటుగా మారింది. ఇలా అనేక కేసులు మేము చూస్తున్నాం. ఆధారాలు లేకుండానే ఆరోపణలు చేస్తున్నారు. ఛత్తీస్‌గఢ్ లిక్కర్ స్కాంలో ఒక్క పైసా కూడా స్వాధీనం చేసుకున్నట్టు ఈడీ ఆధారాలు చూపలేదు. గతంలోనూ అనేక కేసుల్లో ఆధారాలు చూపించలేదు. తప్పులు కేసులు పెడుతుంది. ప్రతీ స్కాంలో ఈడీ తీరు ఇలాగే ఉంది. అరెస్టులు చేయడం అలవాటుగా మారింది అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది.

## డీఆర్‌డీవో, నేవీల ఎమ్ఐజీఎమ్ పరీక్ష విజయవంతం

**న్యూఢిల్లీ:** ట్రయల్ రన్‌లో భాగంగా భారత డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్(డీఆర్డీఓ), నేవీలు సంయుక్తంగా ప్రయోగించిన మల్టీ ఇన్ ఫ్లూయెన్స్ గ్రౌండ్ మైన్ పరీక్ష పరీక్ష విజయవంతమైంది. ఈరోజు (సోమవారం) ఎమ్ఐజీమ్ (Multi Influence Ground Mine) ను భారత నేవీ, డీఆర్‌డీవోలు విజయవంతంగా ప్రయోగించినట్లు కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఈ మేరకు డీఆర్డీఓకు నేవీ బృందానికి అభినందనలు తెలిపారు. ఈ వ్యవస్థ భారత నావికాదళం యొక్క సముద్రగర్భ యుద్ధ సామర్థ్యాలను మరింత మెరుగుపరుస్తుందని రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు.



## వైభవ్ ఆట ఆకట్టుకుంది: ప్రధాని మోదీ ప్రశంసలు

ఐపీఎల్ 2025లో సంచలన బ్యాటింగ్‌తో అందరికంటా పడిన వైభవ్ సూర్యవంశీని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలతో ముంచెత్తారు. అతడు పడిన కష్టం, ఆడిన తీరు తనని అమితంగా ఆకట్టుకుందని అన్నారు. బిహార్‌లో 'ఖేలో ఇండియా' గేమ్స్ ఆరంభోత్సవం సందర్భంగా మోదీ వీడియో సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా క్రీడాకారుల కష్టాన్ని కొనియాడిన ఆయన వైభవ్ విధ్వంసక శతకాన్ని ఆ వీడియో సందేశంలో ప్రముఖంగా ప్రస్తావించారు. 'బిహార్ ముద్దుబిడ్డ వైభవ్ సూర్యవంశీ. అతను ఆడిన మ్యాచ్‌ను చూశాను. 14 ఏళ్ల కౌమార ప్రాయంలోనే కళ్లుచెదిరే ప్రదర్శన కనబరిచాడు. ఇన్నాళ్లు ఏ భారత బ్యాటర్‌కు సాధ్యంకానీ రికార్డును సాధించిన ఘనత వైభవ్‌కే దక్కుతుంది. ఇంతచిన్న వయసులో అంతటి ఇన్నింగ్స్ ఆడటం మాటలు




కాదు. దీనికోసం అతనెంతో కష్టపడ్డాడు. ఆటకోసం తపించాడు. అంకితభావంతో ముందడుగు వేశాడు. అతన్ని చూస్తుంటే ముచ్చటేస్తుంది' అని ఆ సందేశంలో ప్రశంసల మోదీ వర్షం కురిపించారు. 'ఖేలో ఇండియా' కార్యక్రమంతో తమ ప్రభుత్వం క్రీడాకారుల సాఫల్యం కోసం కృషిచేస్తోందని చెప్పారు. అన్ని రకాలుగా అండదండలు అందించేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# త్రిష పెళ్లిపై వదంతులు

## ప్రస్తుత ప్రచారంపై ఇంకా స్పందించని త్రిష, శింబు



**మహా:** దక్షిణాది చిత్ర పరిశ్రమలో ప్రముఖ కథానాయికగా దశాబ్దాలుగా రాణిస్తున్న త్రిష వ్యక్తిగత జీవితం మరోసారి వార్తల్లో నిలిచింది. నలభై ఏళ్లు పైబడుతున్నా ఇంకా అవివాహితగా ఉన్న ఆమె పెళ్లి గురించి తరచూ ఏదో ఒక పుకారు షికారు చేస్తూనే ఉంటుంది. గతంలో తోటి నటుడు విజయ్‌తో ఆమె ప్రేమలో ఉన్నారని, పెళ్లి చేసుకోబోతున్నారని వార్తలు వచ్చాయి. తాజాగా ఇప్పుడు మరో తమిళ నటుడు శింబుతో త్రిష ఏడడుగులు వేయనున్నారనే ప్రచారం ఊపందుకుంది. ఇటీవల నటుడు శింబు, త్రిష చాలా సన్నిహితంగా ఉన్న ఒక ఫొటో ఇంటర్నెట్‌లో వైరల్ అయింది. ఈ ఫొటోలో ఇద్దరూ ఒకరినొకరు చూసుకుంటూ నవ్వుతూ కనిపించారు. ఈ ఫొటో బయటకు రావడంతోనే వారిద్దరి మధ్య ఏదో నడుస్తోందని, త్వరలోనే పెళ్లి పీటలెక్కబోతున్నారంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. దీంతో త్రిష, శింబు పెళ్లి వార్త మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. అయితే, ఈ వైరల్ అవుతున్న ఫొటో ఎప్పటిది, ఏ సందర్భంలోనిది అనే స్పష్టత లేదు.

శింబు, త్రిష మధ్య మంచి స్నేహం ఉందని కోలీవుడ్ వర్గాల్లో ఎప్పటినుంచో వినిపిస్తున్న మాట. వీరిద్దరూ కలిసి గతంలో 'అలై', 'విన్నైతాండి వరువాయా' వంటి విజయవంతమైన చిత్రాల్లో నటించారు. లాక్‌డౌన్ సమయంలో ప్రముఖ దర్శకుడు గౌతమ్ మీనన్ రూపొందించిన 'కార్తీక్ డయల్ సైత ఎన్' అనే షార్ట్ ఫిలింలో కూడా వీరిద్దరూ కలిసి కనిపించి ఆకట్టుకున్నారు. అప్పటి నుంచి వీరి మధ్య సాన్నిహిత్యం మరింత పెరిగిందని చెప్పుకుంటున్నారు. గతంలో పలుమార్లు త్రిష పెళ్లి గురించి వార్తలు వచ్చినప్పటికీ, అవన్నీ కేవలం వదంతులుగానే మిగిలిపోయాయి. ఇప్పుడు శింబుతో వస్తున్న వార్తలపై కూడా ఆమె అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. మరి ఈ తాజా ప్రచారంపై త్రిష కానీ, శింబు కానీ అధికారికంగా స్పందిస్తారేమో వేచి చూడాలి. అప్పటివరకు ఇవి కేవలం ఊహాగానాలుగానే పరిగణించాల్సి ఉంటుంది.




# హిట్-3 వసూళ్ల సునామీ

## రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన నాని మూవీ

### బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు

**మహా:** నేచురల్ స్టార్ నాని నటించిన తాజా చిత్రం 'హిట్-3' (హిట్: ది థర్డ్ కేస్). హిట్ సిరీస్ లో మూడో సినిమా అయిన దీనికి శైలేశ్ కొలను దర్శకత్వం వహించారు. మే 1న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు కొల్లగొడుతోంది. మొదటి రోజు వరల్డ్ వైడ్‌గా రూ. 43 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించిన ఈ మూవీ... నాలుగు రోజుల్లో రూ. 100 కోట్ల క్లబ్‌లోకి చేరింది. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. "సర్కార్ సెంచరీ. ప్రపంచవ్యాప్తంగా 4 రోజుల్లో రూ.101 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు రాబట్టింది" అంటూ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. కాగా, ఈ మూవీలో నాని సరసన హీరోయిన్‌గా కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి నటించారు. మిక్కీ జే మేయర్ బాణీలు అందించారు. యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి త్రిపురనేని నిర్మించారు.

# చిరంజీవి పక్కన ఛాన్స్ కొట్టేసిన టాలీవుడ్ ఎమ్మెల్యే!





మెగాస్టార్ చిరంజీవికి హీరోయిన్ దొరికేసిందా? అంటే అవుననే టాక్ గట్టిగా వినిపిస్తుంది. చిరు ప్రస్తుతం 'విశ్వంభర' సినిమా చేస్తున్నారు. దీనిపై కంటే డైరెక్టర్ అనిల్ రావిపూడితో చేయబోయే మూవీపై అందరి కళ్లున్నాయి. ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ కోసం ఓ యంగ్ హీరోయిన్‌ని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఈ ఏడాదికి 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడి.. చిరంజీవి కోసం ఔట్ అండ్ ఔట్ ఎంటర్‌టైన్ స్క్రిప్ట్ సిద్ధం చేశారు. త్వరలో షూటింగ్ ప్రారంభిస్తారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా ఎవరు నటిస్తారా అని చాలా పేర్లు వినిపించాయి. ఫైనల్‌గా ఇప్పుడు ఓ పేరు ఫిక్సయ్యారు. ఆమెనే కేథరిన్. 2013 నుంచి తెలుగులో అడపాదడపా సినిమాలు చేస్తున్న కేథరిన్.. అల్లు అర్జున్ సరసన రెండు మూవీస్ చేసింది. వీటిలో 'సరైనోడు' ఒకటి. ఇందులో ఎమ్మెల్యే పాత్రలో నటించింది. రీసెంట్ టైంలో బింబిసార, మాచర్ల నియోజకవర్గం, వాల్తేరు వీరయ్య తదితర సినిమాల్లో నటించింది.ఇప్పుడు చిరంజీవి పక్కన హీరోయిన్‌గా ఛాన్స్ అంటే కేథరిన్‌ని అదృష్టం వరించినట్లే. ప్రస్తుతానికి ఈ విషయం ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. త్వరలో మిగతా హీరోయిన్లతో పాటు ఈమె గురించి టీమ్ ప్రకటిస్తారేమో? వచ్చే ఏడాది సంక్రాంతికి కానుకగా ఈ మూవీ థియేటర్లలో రానుంది.

# క్రీడా వార్తలు | SPORTS NEWS




## ఎస్ఆర్‌హెచ్ కొంపముంచిన వరుణుడు..

# ప్లే ఆఫ్స్ రేసు నుంచి ఔట్

ఐపీఎల్2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు తీవ్ర నిరాశ ఎదురైంది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్, ఎస్ఆర్‌హెచ్ మధ్య జరుగుతున్న కీలక మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. దీంతో ప్లే ఆఫ్స్ రేసు నుంచి సన్‌రైజర్స్ నిష్క్రమించింది. ఈ మ్యాచ్‌లో ఎస్ఆర్‌హెచ్ బౌలర్లు అద్భుతంగా రాణించారు. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ రైజర్స్ బౌలర్లు దాటికి నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 133 పరుగులకే పరిమితమైంది. దీంతో ఈ మ్యాచ్‌లో ఎస్ఆర్‌హెచ్ విజయం ఖాయమని అంతా భావించారు. సరిగ్గా ఇదే సమయంలో వరుణుడు ఎంట్రీ ఇచ్చాడు. ఢిల్లీ బ్యాటింగ్ అనంతరం భారీ వర్షం కురిసింది. దీంతో మైదానం ఔట్ ఫీల్డ్ చిత్తడిగా మారింది. వర్షం తగ్గుముఖం పట్టినప్పటికి మైదానం సిద్ధం చేసేందుకు దాదాపు గంటకుపైగా సమయం పట్టే సూచనలు కన్పించాయి. దీంతో అంపైర్లు మ్యాచ్ రద్దు చేశారు. ఈ క్రమంలో ఇరు జట్లకు చెరో పాయింట్ లభించింది. 13 పాయింట్లతో ఢిల్లీ క్యాపిటల్స్ ఆరో స్థానానికి చేరుకుంది. అయితే ఈ మ్యాచ్‌లో గెలిచి ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలన్న హైదరాబాద్ ఆశలు మాత్రం ఆడియాశలు అయ్యాయి. ఇప్పటివరకు 11 మ్యాచ్‌లు ఆడిన సన్‌రైజర్స్ కేవలం మూడింట మాత్రమే విజయం సాధించి ఇంటిముఖం పట్టింది.



## ప్యాట్ కమ్మిన్స్ అరుదైన రికార్డు.. ఐపీఎల్ చరిత్రలోనే




ఐపీఎల్2025లో ఉప్పల్ వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ బంతితో మ్యాజిక్ చేశాడు. తన అద్భుత బౌలింగ్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ టాపర్డర్‌ను కుప్పకూల్చాడు. ఇన్నింగ్స్ తొలి బంతికే కరుణ్ నాయర్‌ను ఔట్ చేసి తన జట్టుకు అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చాడు. ఆ తర్వాత మూడో ఓవర్ మొదట బంతికి ఫాఫ్ డుప్లెసిస్, ఐదో ఓవర్ మొదటి బంతికి అభిషేక్ పోరెల్‌ను కమ్మిన్స్ పెవిలియన్‌కు పంపాడు. కమ్మిన్స్ ఓవరాల్‌గా తన 4 ఓవర్ల కోటాలో 19 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలో కమ్మిన్స్ ఓ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఐపీఎల్‌లో ఒక ఇన్నింగ్స్ పవర్ ప్లేలో అత్యధిక వికెట్లు తీసిన కెప్టెన్‌గా కమ్మిన్స్ చరిత్ర సృష్టించాడు. ఇప్పటి వరకు ఒక ఇన్నింగ్స్ పవర్ ప్లే ఏ కెప్టెన్ కూడా మూడు వికెట్లు సాధించలేకపోయాడు. అక్షర్ పటేల్(ఢిల్లీ క్యాపిటల్స్), జహీర్ ఖాన్(ఢిల్లీ క్యాపిటల్స్), షాన్ పోలాక్(ముంబై ఇండియన్స్) వంటి కెప్టెన్లు ఐపీఎల్ ఇన్నింగ్స్ పవర్ ప్లేలో 2 వికెట్లు పడగొట్టారు. తాజా మ్యాచ్‌తో ఈ త్రయాన్ని కమ్మిన్స్ అధిగమించాడు. మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ నామమాత్రపు స్కోర్‌కే పరిమితమైంది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన 7 వికెట్ల నష్టానికి ఢిల్లీ 133 పరుగులు చేసింది. 29 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన ఢిల్లీని స్టబ్స్(41 నాటౌట్), ఆశుతోష్ శర్మ(41) ఆదుకున్నారు. ఎస్ఆర్‌హెచ్ బౌలర్లలో కమ్మిన్స్ మూడు, ఉనద్కట్, హర్షల్ పటేల్, మలింగ తలా వికెట్ సాధించారు.

## సీఎస్‌కే జట్టులోకి ఫాస్టెస్ట్ సెంచరీ వీరుడు..



ఐపీఎల్2025లో చెన్నై సూపర్ కింగ్స్ ప్రయాణం ముగిసిన సంగతి తెలిసిందే. వరుస ఓటములతో మరో మూడు మ్యాచ్‌లు మిగిలుండగానే ప్లే ఆఫ్స్ రేసు నుంచి సీఎస్‌కే నిష్క్రమించింది. అయితే మిగిలిన మూడు మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి తమ పరువు కాపాడుకోవాలని సీఎస్‌కే భావిస్తోంది. సీఎస్‌కే తమ తదుపరి మ్యాచ్‌లో మే 7న ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌కు ముందు చెన్నై సూపర్ కింగ్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీకి చెందిన 22 ఏళ్ల అన్‌క్యాప్డ్ వికెట్ కీపర్‌బ్యాటర్ వన్ష్ బేడీ చీలమండ గాయం కారణంగా మిగిలిన సీజన్‌కు దూరమయ్యాడు. అతడి స్థానంలో బరోడా బ్యాటర్ ఉర్విల్ పటేల్‌ను చెన్నై తమ జట్టులోకి తీసుకుంది. "ఎడమ చీలమండ గాయం కారణంగా టోర్నమెంట్‌లోని మిగిలిన మ్యాచ్‌లకు వన్ష్ బేడీ దూరమయ్యాడు. అతడి స్థానంలో చెన్నై సూపర్ కింగ్స్ ఉర్విల్ పటేల్‌తో ఒప్పందం కుదుర్చుకుంది" అని ఐపీఎల్ వర్గాలు ఒక ప్రకటనలో వెల్లడించాయి.

## అతడు ఇంకో ఆరేళ్లపాటు ఐపీఎల్ ఆడతాడు: వరుణ్ చక్రవర్తి





కోల్‌కతా నైట్ రైడర్స్ ఆల్‌రౌండర్ ఆండ్రీ రసెల్ (Andre Russel)పై ఆ జట్టు బౌలర్ వరుణ్ చక్రవర్తి (Varun Chakravarthy) ప్రశంసలు కురిపించాడు. ఇప్పట్లో అతడు రిటైర్ కాబోడని.. కనీసం మరో ఆరేళ్లపాటు ఐపీఎల్ ఆడతాడని పేర్కొన్నాడు. కాగా ఐపీఎల్2025 (IPL 2025) మెగా వేలానికి ముందు కేకేఆర్ రసెల్‌ను రూ. 12 కోట్లకు అతడిని రిటైన్ చేసుకుంది. అయితే, తాజా ఎడిషన్ ఆరంభం నుంచి ఈ జమైకన్ స్టార్ పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. గత ఏడు ఇన్నింగ్స్‌లో కేవలం డెబ్బై రెండు పరుగులే చేశాడు. అయితే, ఆదివారం రాజస్తాన్ రాయల్స్‌తో మ్యాచ్‌లో మాత్రం రసెల్ దుమ్ములేపాడు.

**25 బంతుల్లోనే 57**

ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన రసెల్ 25 బంతుల్లోనే 57 పరుగులతో అజేయంగా నిలిచాడు. అతడి ఇన్నింగ్స్‌లో నాలుగు ఫోర్లతో పాటు ఆరు సిక్సర్లు ఉన్నాయి. ఇక రసెల్ ఇన్నింగ్స్ కారణంగా 200కు పైగా స్కోరు సాధించిన కేకేఆర్ రాజస్తాన్‌పై జయభేరి మోగించింది.

**ఇంకో ఆరేళ్లపాటు ఐపీఎల్ ఆడతాడు**

ఇక రసెల్ ఇప్పటికి పదకొండు మ్యాచ్‌లలో కలిపి 129 పరుగులు పూర్తి చేసుకున్నాడు. గత మ్యాచ్‌లలో బ్యాటర్‌గా విఫలమైనప్పటికీ ఆ పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్.. బౌలర్‌గా ఎనిమిది వికెట్లు తీయగలిగాడు. కాగా ఫామ్‌లేమి, వయసు దృష్ట్యా ఐపీఎల్2025 తర్వాత రసెల్ రిటైర్మెంట్ ప్రకటిస్తాడనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాజస్తాన్‌పై గెలుపు అనంతరం కేకేఆర్ మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఈ విషయంపై స్పందించాడు. ''ఇంకో రెండు మూడు సైకిళ్ల పాటు అతడు ఐపీఎల్‌లో ఆడాలని భావిస్తున్నాడు. అంటే.. ఇంకో ఐదారేళ్లన్న మాట. అతడు ఫిట్‌గా ఉన్నాడు. బాగున్నాడు.

**వయసుతో పనేంటి?**

అలాంటపుడు వయసుతో పనేంటి? జట్టు ప్రయోజనాల కోసం తన వంతు కృషి చేసినంత కాలం ఓ ఆటగాడు ఆడుతూనే ఉంటాడు. ఫ్రాంఛైజీ క్రికెట్ యాజమాన్యాలు ఇలాగే ఆలోచిస్తాయి. ఇలాంటి ఆలోచనా విధానాన్ని ఎవరూ ప్రశ్నించలేరు'' అని వరుణ్ చక్రవర్తి తెలిపాడు. కాగా రసెల్ స్పిన్నర్ల బౌలింగ్‌లోనూ చితక్కొట్టగలడని ఈ సందర్భంగా వరుణ్ స్పష్టం చేశాడు. కాగా 37 ఏళ్ల రసెల్ 2014 నుంచి కోల్‌కతాతోనే కొనసాగుతున్నాడు. కాగా ఈడెన్ గార్డెన్స్‌లో ఆదివారం నాటి మ్యాచ్‌లో కేకేఆర్ రాజస్తాన్‌పై ఒకే ఒక్క పరుగు తేడాతో గెలిచింది. తద్వారా ప్లే ఆఫ్స్ ఆశలను సజీవం చేసుకుంది. ఇప్పటికి ఈ సీజన్‌లో రహానే సేన ఆడిన పదకొండు మ్యాచ్‌లలో ఐదు గెలిచి.. పట్టికలో ఆరో స్థానంలో ఉంది.

**ఐపీఎల్ 2025:**
**కోల్‌కతా వర్సెస్ రాజస్తాన్**
కోల్‌కతా స్కోరు: 206/4 (20)
రాజస్తాన్ స్కోరు: 205/8 (20)
ఫలితం: ఒక్క పరుగు తేడాతో రాజస్తాన్‌పై కేకేఆర్ గెలుపు
ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్: ఆండ్రీ రసెల్.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com